www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -110 మంగళవారం 4 ఆగస్టు 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# నిర్దోషిగా బ్రిజ్ భూషణ్

**మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసులో బ్రిజ్ భూషణ్‌కు ఊరట**

**ఆయన్ను నిర్దోషిగా ప్రకటించిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు**

**సహ నిందితుడు వినోద్ తోమర్‌కు కూడా క్లీన్ చిట్**

**గౌరవప్రదంగా నిర్దోషిగా తేల్చిందన్న బ్రిజ్ భూషణ్**



**న్యూఢిల్లీ ఆగస్టు 3,(ప్రజావినికిడి):**
మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు, బీజేపీ నేత బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌కు భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఆయనను, మరో నిందితుడు వినోద్ తోమర్‌ను నిర్ధోషులుగా తేలుస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నేడు తీర్పు వెలువరించింది. దీంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసుకు తెరపడినట్లయింది.
తీర్పు వెలువడిన వెంటనే బ్రిజ్ భూషణ్ 'ఎన్డీటీవీ'తో మాట్లాడుతూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "నాపై ఆరోపణలు వచ్చిన రోజే చెప్పాను..

మిగతా 2లో.

# ప్రాజెక్టుల జలకళ






**లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో**

**గోదావరిలో తగ్గిన వరద ప్రవాహం**

**రాష్ట్రంలో విచిత్ర వాతావరణం**

**మధ్యాహ్నం ఎండ, సాయంత్రం వాన**

**హైదరాబాద్‌లో భారీ వర్షం**

**రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నేడు, రేపు మోస్తరు వర్షాలు**

హైదరాబాద్, **ఆగస్టు 3,(ప్రజావినికిడి):**
ఎగువ పరీవాహక ప్రాంతంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గోదారమ్మ శాంతించినా.. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. సోమవారం ఆల్మట్టి ప్రాజెక్టుకు 1.36 లక్షల క్యూసెక్కుల వరద రాగా... 1.50 లక్షల క్యూసెక్కులను దిగువకు వదిలిపెట్టారు. నారాయణపూర్ ప్రాజెక్టుకు 1.28 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా... 1.29 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టుకు 1.92 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా... దాదాపు అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇది మరింత

మిగతా 2లో.

# స్తంభించిన పార్లమెంట్

**నీట్ పేపర్ లీక్, అయోధ్య రామాలయ విరాళాల**

**చోరీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల ఆందోళన**

**నిరసనల మధ్యే ఉభయ సభల్లో రెండు బిల్లులు**

**ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటుతో ఆమోదం**



**న్యూఢిల్లీ ఆగస్టు 3,(ప్రజావినికిడి):**
నీట్ పేపర్ లీకేజీ, అయోధ్య రామాలయ విరాళాల చోరీ ఘటనలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాల ఆందోళనతో పార్లమెంట్ స్తంభించింది. జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన అణచివేతకు హోం మంత్రి సరైన వివరణ ఇచ్చే వరకు పార్లమెంటులో తమ ఆందోళనను కొనసాగి స్తామని ప్రతిపక్షం పేర్కొంది. ఈ డిమాండ్ తో లోక్‌సభ, రాజ్యసభలలో ప్రతిపక్షాలు

మిగతా 2లో.

# చక్రవర్తి తన డిగ్రీ చూపిస్తారా?

**ప్రశ్నించిన అభిజిత్ దీప్కే -స్కాలర్‌షిప్‌తో, రుణంతో చదువుకున్నానని వెల్లడి**

**సీజేపీ సామాజిక ఉద్యమంగానే కొనసాగుతుందని స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ ఆగస్టు 3,(ప్రజావినికిడి):**
నీట్ పేపర్ లీక్ వ్యవహారం లో దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే లక్ష్యం గా బీజేపీ సర్కార్ పావులు కదుపుతుంది. దీప్కే అమెరికా చదువుకునేందుకు డబ్బులు ఎలా వచ్చాయంటూ బీజేపీ నాయకులు ఆర్‌టీఐ దరఖాస్తును దాఖలు చేశారు. దీనిపై అభిజిత్ స్పందిస్తూ తన డిగ్రీని, విద్యా రుణాలకు సంబంధించి



మిగతా 2లో.

# రాయలసీమ వనరులు తీవ్రంగా దోపిడీకి గురయ్యాయి

**రైజింగ్ రాయలసీమ కార్యక్రమంలో పాల్గొన్న మాధవ్**

**ఈ ప్రాంతం నుంచి ఎంతో మంది సీఎంలు వచ్చారని వ్యాఖ్య**

**రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలి**

**కర్నూలు ఆగస్టు 3,(ప్రజావినికిడి):**
రాయలసీమ విశ్వవిద్యాలయంలో సమర్థ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైజింగ్ రాయలసీమ' కార్యక్రమంలో బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీమ ప్రాంత

మిగతా 2లో.





# బీజేపీకి ఎదురుగాలి

**మధ్యప్రదేశ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు**

**గుజరాత్‌లో కమలంకు తగ్గిన మెజార్టీ**

**కాషాయ కంచుకోటలో ప్రశాంత్ కిషోర్ ఘన విజయం**

**బంకిపూర్ ఆగస్టు 3,(ప్రజావినికిడి):**
జెన్ జీ ఉద్యమంతో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించిన ఉప ఎన్నికల ఫలితాల్లో బీజేపీ జాతీయ అధ్యక్షుడి స్థానాన్ని ఆ పార్టీ కోల్పోయింది.

మిగతా 2లో.

# "మిస్టర్ డ్రామారావు"

**కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్**

**సుదర్శన్ రెడ్డి మరణంతో బీఆర్‌ఎస్ రాజకీయం చేస్తోందని ఆరోపణ**

**పదేళ్లలో మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించారని విమర్శ**

**అధికార లాంఛనాలతో గౌరవించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వెల్లడి**

**వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్య**



తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దివంగత ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని కేటీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపిస్తూ సోమవారం 'ఎక్స్' వేదికగా ఘాటు విమర్శలు చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఆయన్ని విస్మరించి, ఇప్పుడు ఆయన మరణంపై రాజకీయం చేస్తున్న 'మిస్టర్ డ్రామారావు' కేటీఆర్ అంటూ పొంగులేటి మండిపడ్డారు.

మిగతా 2లో.

# 2 లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారో చెప్పాలి

**అది సూసైడ్ నోట్ కాదు కాంగ్రెస్ ప్రభుత్వంపై చార్జీషీట్**

**భవనాలే కాదు రాజకీయంగా సమాధి కట్టడమూ తెలుసు**

**89 కేసులున్న సీఎం రేవంత్‌రెడ్డి క్రిమినల్ వేస్ట్**

**నిరుద్యోగులు బలవన్మరణాలకు పాల్పడొద్దు**

**ప్రభుత్వ ఒత్తిడి వల్లే పెద్ది సుదర్శన్‌రెడ్డి మరణం**

**అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు జరపాలి**

**బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**

**హైదరాబాద్‌ఆగస్టు 3,(ప్రజావినికిడి):**
ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రాక ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురానికి చెందిన గడ్డం వేణు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడం బాధాకరమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. ఆయన విడుదల చేసింది సూసైడ్ నోట్ కాదనీ, రాష్ట్ర ప్రభుత్వంపై చార్జీషీట్ వంటిదని విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 89 కేసులున్న రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా

మిగతా 2లో.



**కర్ణాటక కేబినెట్ విస్తరణతో**

# కాంగ్రెస్‌లో తీవ్ర అసమ్మతి

**చివరి నిమిషంలో మంకాల్ వైద్య పేరు తొలగింపు**

**సీనియర్ లింగాయత్ నేత ఎస్.ఎస్. మల్లికార్జున్‌కు చోటు**

**పదవులు దక్కని ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తామని హెచ్చరిక**

**ఎమ్మెల్యే తన్వీర్ సేర్ మద్దతుదారుడి ఆత్మహత్యాయత్నం**

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మంత్రివర్గ విస్తరణ ఆ పార్టీలో తీవ్ర అసంతృప్తిని, అంతర్గత విభేదాలను రాజేసింది.

మిగతా 2లో.




# జోగినులకు అండగా ప్రభుత్వం

**లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల వేడుకల్లో పాల్గొన్న పొన్నం ప్రభాకర్**

**అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి**

**జోగినులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తామని వెల్లడి**

**హైదరాబాద్ ఆగస్టు 3,(ప్రజావినికిడి):**
లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జోగినుల కోసం కీలక ప్రకటనలు చేశారు. జోగినులకు ప్రత్యేక గుర్తింపునిస్తూ ఐడెంటిటీ కార్డులు (గుర్తింపు కార్డులు) జారీ చేయడంతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



మిగతా 2లో.

# స్తంభించిన పార్లమెంట్

ఏకతాటిపైకి వచ్చి ఆందోళన చేయడంతో సభా కార్యకలాపాలకు పలుమార్లు అంతరా యం ఏర్పడింది. జంతర్ మంతర్ వద్ద పోలీసుల అరాచకాలకు, అయోధ్యలోని రామ మందిర దోపిడీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు పార్లమెంటు వెలుపలా నిరసన తెలిపాయి. 'అమిత్ షా పార్లమెంటుకు ఎందుకు రావడం లేదు?' అంటూ రాసి ఉన్న పెద్ద బ్యానర్‌ను ప్రదర్శించడంతో పాటు ప్లకార్డులతో ఆందోళన చేపట్టాయి. వర్షాకాల సమావేశాలు మూడో వారంలోకి ప్రవేశించినప్పటికీ ఉభయ సభలలో ప్రతిపక్షాలు కొనసాగిస్తున్న ఆందోళన కేంద్ర ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బగా పరిణమించాయి. ఈ భారీ నిరసనల మధ్యే ప్రధాన న్యాయమూర్తితో సహా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను 34 నుంచి 38కి పెంచే చట్ట సవరణ లోక్‌సభలో ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. అదే విధంగా ప్రతిపక్షాల నిరసనల మధ్యే రాజ్యసభలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి (సవరణ) బిల్లు మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. సంయుక్త పార్లమెంటరీ కమిటీ సహకార (సవరణ) చట్టానికి మద్దతుగా తన నివేదికను సమర్పించింది. స్వల్ప మార్పులతో ఈ బిల్లును చట్టంగా మార్చాలని జేపీసీ సిఫారసు చేసింది. లోక్‌సభలో, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 'బ్యాంకర్స్ బుక్స్ ఎవిడెన్స్ యాక్ట్ స్తంభించిన పార్లమెంట్ సవరణ బిల్లు, కేంద్ర సహాయ మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్.. ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ బిల్లును ప్రవేశపెట్టారు. ఇది బ్యాంకు రికార్డులను కోర్టులో విశ్వసనీయ సాక్ష్యంగా స్వీకరించడానికి అనుమతిస్తుంది. 1891 నాటి చట్టం స్థానంలో వచ్చిన ఈ కొత్త చట్టంలో, డిజిటల్, ఎలక్ట్రానిక్, వర్చువల్ రికార్డులను బ్యాంకు రికార్డులుగా చేర్చడానికి నిబంధనలు ఉన్నాయి.ఇదిలా ఉండగా లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మెన్ ఉభయ సభలలో ప్రతిపక్షాల నిరసనలను అణచివేసేందుకు పలుమార్లు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. జంతర్ మంతర్ వద్ద పోలీసుల చర్య, అయోధ్యలో దారుణాలపై వివరంగా చర్చించకుండా నిరసనల నుంచి వెనక్కి తగ్గబోమని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. నిరసనలు తీవ్రతరం కావడంతో ఉభయ సభలను నేటికి వాయిదా వేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా భవిష్యత్ నిరసనల కోసం ప్రణాళికలు రూపొందించడానికి ఇండియా బ్లాక్ ఎంపీలు సమావేశమయ్యారు.

# బీజేపీకి ఎదురుగాలి

మొదటిపేజీ తరువాయి

మధ్యప్రదేశ్‌లోని దాతియా నియోజకవర్గం లో కాంగ్రెస్ గెలుపొందగా, గుజరాత్‌లోని మంజల్‌పుర్ నియోజకవర్గాన్ని బీజేపీ నిలబెట్టుకుంది. ఇక బీజేపీకి కంచుకోట అయిన బంకిపూర్ నియోజకవర్గంలో ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ (జేఎస్పీ) వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ ఘన విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాపై ప్రశాంత్ కిషోర్ 18,953 ఓట్ల తేడాతో గెలుపొందారు. తొలి రౌండ్ నుంచే బీజేపీపై ఆధిక్యత కనబరుస్తూ వచ్చిన కిషోర్‌కు మొత్తంగా 63,203 ఓట్లు రాగా, సిన్హాకు 44,250 ఓట్లు లభించాయి. ఆర్జేడీ అభ్యర్థి రేఖా కుమారి 14,085 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ వార్త తెలియగానే జన్ సురాజ్ పార్టీ ప్రధాన కార్యాలయంలో, ఓట్ల లెక్కింపు కేంద్రం వెలుపల సంబురాలు మిన్నంటాయి. పార్టీ అభిమానులు, మద్దతుదారులు డ్యాన్సులు చేస్తూ, మిఠాయిలు పంచుతూ కనిపించారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త అయిన కిషోర్ కొన్నేండ్ల క్రితమే పార్టీని స్థాపించారు. మొదటిసారిగా ఈ ఎన్నికల్లో పోటీ చేశారు. 1995 నుంచి ఈ సీటులో బీజేపీ ఎన్నడూ ఓడిపోలేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికల్లో రాజ్యసభకు ఎన్నిక కావడంతో బంకిపూర్ సీటుకు ఉప ఎన్నికలు జరిగాయి. జులై 30న ఉప ఎన్నికల్లో 34.30శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా 26 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. ఈ అసెంబ్లీ సీటు నుంచి నబిన్ వరుసగా ఐదు సార్లు విజయం సాధించారు. అంతకుముందు ఆయన తండ్రి ప్రాతినిధ్యం వహించారు.

**బీజేపీ నాయకత్వాన్ని బీహార్ ప్రజలు తిరస్కరించారు : ప్రశాంత్ కిషోర్**

బీహార్ ప్రజలు బీజేపీ నాయకత్వాన్ని తిరస్కరించారని ప్రశాంత్ కిషోర్ అన్నారు. గెలుపు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నిక కేవలం ఒక ఎమ్మెల్యేను ఎన్నుకునేందుకు మాత్రమే జరిగినది కాదన్నారు. బీహార్ నాయకత్వంపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన సందేశమని, బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నాయకత్వాన్ని రాష్ట్ర ప్రజలు తిరస్కరించారని తెలిపారు. నేరపూరిత ధోరణులు, వివాదాస్పద ప్రవర్తన ఉన్న వ్యక్తికి బీజేపీ నాయకత్వాన్ని అప్పగించిందని, ఇలాంటి నాయకత్వాన్ని బీహార్ ప్రజలు అంగీకరించరని చెప్పారు. ప్రజలిచ్చిన తీర్పును బీజేపీ గౌరవంగా స్వీకరిస్తుందని ఆ పార్టీ బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్ సరగోయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజా తీర్పు అన్నింటికంటే అతీతమైనదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష పార్టీల్లా రాజ్యాంగ వ్యవస్థలను లేదా ఈవీఎంలను, ఎన్నికల కమిషన్‌ను తాము విమర్శించబోమని అన్నారు.

**మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్, గుజరాత్‌లో బీజేపీ అభ్యర్థుల గెలుపు**

మధ్యప్రదేశ్‌లోని దాతియా నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన్‌శ్యామ్ సింగ్ విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి ఆశుతోష్ తివారిపై 6,016 ఓట్ల తేడాతో ఘన్‌శ్యామ్ గెలుపొందారు. ఆయనకు 66,757 ఓట్లు పోలయ్యాయి. ఆజాద్ సమాజ్‌పార్టీకి చెందిన దామోదర్ యాదవ్‌కు సుమారు 22 వేల ఓట్లు పోలయ్యాయి. గుజరాత్‌లోని మంజల్‌పుర్ నియోజకవర్గాన్ని బీజేపీ నిలబెట్టుకుంది. వడోదర జిల్లాలో ఉన్న ఆ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి సతీశ్ పటేల్ గెలుపొందారు. మాజీ మంత్రి యోగేశ్ పటేల్ జూన్ 2న మృతిచెందడంతో ఆ సీటుకు ఉప ఎన్నిక నిర్వహించారు. మంజల్‌పుర్ ఎన్నికలో కాంగ్రెస్, బీజేపీ మాత్రమే పోటీలో నిలిచాయి. గతం కంటే బీజేపీకి ఈ ఉపఎన్నికల్లో ఓట్లు తగ్గటం గమనార్హం.

# ప్రాజెక్టుల జలకళ

మొదటిపేజీ తరువాయి

పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచ నా వేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు 1.49 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా... 800 క్యూసెక్కులను ఎత్తిపోతల పథకాల ద్వారా బయటకు తరలిస్తున్నారు. శ్రీశైలం జలాశయం పూర్తిసామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా... ప్రస్తుతం 92.04 టీఎంసీల నీరు ఉంది. జలాశయంలోకి రోజూ దాదాపు 13 టీఎంసీలకు పైగా వరద జలాలు వస్తున్నాయి. వరద ఇలాగే కొనసాగితే పదిరోజుల్లో పూర్తిగా నిండే అవకాశం ఉంది. మరోవైపు గోదావరి నదిలో క్రమంగా వరద తగ్గుతున్నప్పటికీ.. కృష్ణానదిలో కంటే అధికంగానే ఉంది. మేడిగడ్డ బ్యారేజీకి 2.55 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, వచ్చిన వరదను వచ్చినట్లే దిగువకు వదులుతున్నారు. సమ్మక్కసాగర్ (తుపాకులగూడెం)కు 4.12 లక్షల క్యూసెక్కులు, దుమ్ముగూడెం(సీతమ్మసాగర్)కు 7.12 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది.

రాష్ట్రంలో విచిత్ర వాతావరణం నెలకొంది. జూలై చివరివారంలో నాలుగైదు రోజులపాటు వర్షం వదలకుండా పడగా.. ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయి. పగలంతా తీవ్ర వేడి, ఉక్కపోత వాతావరణం ఉంటూ.. సాయంత్రం కాగానే వర్షం పడుతోంది. సోమవారం 27 జిల్లాల్లో 35 డిగ్రీలకుపై గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సూర్యాపేట జిల్లా మునగాలలో అత్యధికంగా 38.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరో వారంపాటు ఇవే పరిస్థితులు ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అన్ని జిల్లాల్లో బలమైన ఉపరితల గాలులు వీస్తాయని చెప్పారు. 9వ తేదీ వరకు రాష్ట్రంలో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. సోమవారం పలుచోట్ల భారీ వర్షం కురిసింది. మెదక్ జిల్లా పాపన్నపేటలో 6 సె.మీ వర్షపాతం నమోదైంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. కొడంగల్‌లో 10.13 సె.మీ వర్షం పడింది.

**హైదరాబాద్‌లో భారీ వర్షం**

హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు భారీ వర్షం కురిసింది. దీంతో ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. కాప్రా, ఉప్పల్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, రాణిగంజ్ ప్రాంతాల్లో రోడ్లపై మోకాళ్లలోతు వరదనీరు నిలిచిపోవడంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో రాత్రి 10 గంటల వరకు వర్షం పడుతూనే ఉంది. కాప్రాలో 6.9 సెం.మీ, ఏఎవీసరావునగర్‌లో 4, ఉప్పల్‌లో 4 సెం.మీ వర్షం కురిసింది. ఉద్యోగులు విధులు ముగించుకొని ఇళ్లకు వెళ్లే సమయంలో వర్షం కురవడంతో పలు ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. జూబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, జేఎన్టీయూ, కూకట్‌పల్లి ప్రాంతాల్లో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు, మున్సిపల్ సిబ్బంది రోడ్లపై నీటిని తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

# "మిస్టర్ డ్రామారావు"

## కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్




పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఉద్యమకారుడైన పెద్ది సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించిందని పొంగులేటి ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఓటమి పాలైన తర్వాత ఆయనకు కనీసం రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ పదవి అయినా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. సంతోష్ రావు, దామోదర్ రావు వంటి వారికి పదవులు కట్టబెట్టిన బీఆర్ఎస్ నాయకత్వం, పెద్ది సుదర్శన్ రెడ్డిని ఎందుకు విస్మరించిందని ఆయన ప్రశ్నించారు.

తమ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ది సుదర్శన్ రెడ్డిని వైద్య చికిత్స కోసం వరంగల్ నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసిందని, ఆయన అంత్యక్రియలను అధికారిక పోలీసు లాంఛనాలతో నిర్వహించి గౌరవించిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. ఉద్యమకారులను కేవలం ఓట్ల కోసం వాడుకుని, అధికారం, కీలక పదవులన్నీ కల్వకుంట్ల కుటుంబమే అనుభవించడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. మరణాలను సైతం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న బీఆర్ఎస్ పార్టీకి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మరోసారి గుణపాఠం చెప్పడం ఖాయమని పొంగులేటి ధ్వజమెత్తారు.

# 2 లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారో చెప్పాలి

మొదటిపేజీ తరువాయి

చేయడమే కాంగ్రెస్ పార్టీ చేసిన "క్రిమినల్ వేస్ట్"అని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు, నిరుద్యోగులను మోసం చేసినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం 16,978 ఉద్యోగాలనే మాత్రమే భర్తీ చేసిందన్నారు. అందులోనూ బీఆర్ఎస్ ఇచ్చిన నోటిఫికేషన్లను తీసేస్తే 10 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని వివరించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారో సమాధానం చెప్పాలని రాహుల్‌గాంధీని, రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి సాధించిన విజయం అంటే 150 మంది గురుకుల విద్యార్థుల మరణాలా? లేక ఉద్యోగాలు అడిగిన నిరుద్యోగులకు "ఎండ్రిన్ తాగి చావండి" అనే పరిస్థితి కల్పించడమా?అని ప్రశ్నించారు. 21 ఏండ్లకే చట్టసభల్లో ప్రవేశానికి అవకాశం కల్పించాలంటూ మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి ఆ బాధ్యతలను యువకుడికి అప్పగించాలని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన చేతిలో లేని అంశాలపై మాట్లాడుతున్నారని విమర్శించారు. 21 ఏండ్ల అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేసినా అది ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండబోదని స్పష్టం చేశారు.

**జాబులు లేని క్యాలెండర్**

ఎన్నికల సమయంలో నిరుద్యోగులను కేవలం ఓట్ల కోసం ఉపయోగించుకోవడం కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాలుగా అలవాటేనని కేటీఆర్ విమర్శించారు. యూత్ డిక్లరేషన్ సహా అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా యువతను మోసం చేసిందని చెప్పారు. ఉద్యోగాల పేరుతో అసెంబ్లీలో పెట్టింది జాబ్ క్యాలెండర్ కాదనీ,"జాబులు లేని క్యాలెండర్" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

యువత ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాశ చెందొద్దనీ, ఒత్తిడికి గురికావొద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఎవరూ ఆత్మహత్యలు లేదా బలవన్మరణాలకు పాల్పడొద్దని కోరారు. రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో యువత ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతోపాటు వారి భవిష్యత్తుకు అండగా నిలిచే విధానాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇంజినీరింగ్ విద్యార్థులు, చదువుకున్న యువతను "క్రిమినల్ వేస్ట్" అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానించడంపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు.

**ఎన్నికల అఫిడవిట్ నింపే తెలివి ఉందా?**

విద్యార్థులను, యువతను అవమానించే అర్హత రేవంత్ రెడ్డికి లేదని కేటీఆర్ అన్నారు. ఆయన జీవితంలో ఎప్పుడైనా పోటీ పరీక్ష రాశారా? కనీసం ఉద్యోగానికి దరఖాస్తు ఫారం నింపారా? అని ప్రశ్నించారు. ఆయన ఎన్నికల అఫిడవిట్‌ను సైతం స్వయంగా నింపే తెలివి రేవంత్‌కు ఉందా? అని సవాల్ విసిరారు. లక్షలాది మంది విద్యార్థులను "క్రిమినల్ వేస్ట్" అనడం అత్యంత అవమానకరమని అన్నారు. రాష్ట్రంలో నిర్మితమైన ప్రాజెక్టులు, రోడ్లు, భవనాలు, సచివాలయం, కమాండ్ కంట్రోల్ సెంటర్, రూ.200 కోట్ల జూబ్లీహిల్స్‌లోని బోధి ప్యాలెస్ వంటి నిర్మాణాలన్నీ ఇంజినీర్ల ప్రతిభ ఫలితమేనని గుర్తు చేశారు. అలాంటి ఇంజినీర్లనే అవమానించిన రేవంత్ రెడ్డి వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వారికి భవనాలు నిర్మించడం మాత్రమే కాదనీ, అవమానించిన నాయకులకు, ఆ పార్టీలకు రాజకీయంగా సమాధి కట్టడం కూడా తెలుసని అన్నారు.

**అసెంబ్లీలో ఉద్యోగాల గురించి అడుగుతాం**

అసెంబ్లీ సమావేశాలను 15 రోజులపాటు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. యువతకు ఇచ్చిన హామీల అమలు, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చ జరపాలని కోరారు. ప్రభుత్వం ఇందుకు సిద్ధం కాకపోతే యువతకు చేసిన ద్రోహాన్ని అసెంబ్లీలో బీఆర్ఎస్ తరఫున గట్టిగా నిలదీస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఐటీ రంగం క్షీణించడానికి కూడా ప్రభుత్వ వైఫల్యమే కారణమని అన్నారు. తెలంగాణ ఐటీ ప్రగతి తిరోగమనంలోకి వెళ్లిందన్నారు.

**అవి కాళేశ్వరంలో భాగం కాదా?**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం అబద్ధాలు ప్రచారం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఎల్లంపల్లి రిజర్వాయర్ నిండిందని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, అక్కడి నుంచి మిడ్ మానేరు వరకు నీరు ఎలా వస్తోందో చెప్పాలని డిమాండ్ చేశారు. గాయత్రి పంప్ హౌస్, మేడారం పంపింగ్ వ్యవస్థను ఎవరు నిర్మించారో, అవి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కాదా అని సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే రివర్స్ పంపింగ్, మానేరు నుంచి ఎస్ఆర్ఎస్‌పీకి నీటిని తరలించే కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తోందని చెప్పారు.

**భూముల కోసమే మెట్రో స్వాధీనం**

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం కాకుండా కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ప్రయివేట్ కంపెనీ అప్పులను రాష్ట్ర ప్రజలపై మోపే ప్రయత్నం జరుగుతోందన్నారు. మెట్రో భూములను కొల్లగొట్టేందుకే ఈ ప్రయత్నం చేస్తోందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో మెట్రో విస్తరణకు అభ్యంతరం చెప్పని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తోందో, మెట్రోను స్వాధీనం చేసుకోవాలన్న ప్రభుత్వ ఉద్దేశం ఏంటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితోపాటు బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తోందని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# రాయలసీమ వనరులు తీవ్రంగా దోపిడీకి గురయ్యాయి

స్థితిగతులు, ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు భవిష్యత్ కార్యాచరణపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాయలసీమ ప్రాంతం తీవ్ర వెనుకబాటుతనానికి గురైందని, ఇక్కడి ప్రాకృతిక, మానవ వనరులు దోపిడీకి గురయ్యాయని అన్నారు.

ఈ ప్రాంతం నుంచి ఎందరో ముఖ్యమంత్రులు ప్రాతినిధ్యం వహించినప్పటికీ.. రాయలసీమ అభివృద్ధిలో ఎందుకు వెనుకబడిపోయిందో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వెనుకబాటుతనాన్ని అధిగమించేందుకు నాయకులు, మేధావులు ఒకే తాటిపైకి వచ్చి సీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలని పిలుపునిచ్చారు.

సీమ పురోగతి కోసం ఆయన 'ప్రజలు, పాడిపంటలు, పరిశ్రమలు, పర్యాటకం, పర్యావరణం' విధానాన్ని సూచించారు. వచ్చే 20 ఏళ్లలో రాయలసీమను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దానిపై సమగ్ర డాక్యుమెంటరీని రూపొందించడమే కాకుండా, దాన్ని ఆచరణలో సాధించి తీరాలని అన్నారు.

# చక్రవర్తి తన డిగ్రీ చూపిస్తారా?

పత్రాలను బహిరంగంగా చూపించడానికి తాను సిద్ధమని, మరి బీజేపీ నేతలు కూడా తమ విద్యార్హతలను వెల్లడిస్తారా? అంటూ ఆయన సోమవారం ప్రశ్నించారు. "నాకు వచ్చిన స్కాలర్‌షిప్ లేఖను, విద్యా రుణం తీసుకున్న లేఖను చూపించడానికి నేను సిద్ధమే, మరీ మీ చక్రవర్తి కూడా తన డిగ్రీ చూపిస్తారా?' అని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. బోస్టన్‌లో పబ్లిక్ రిలేషన్స్‌లో కోర్సు పూర్తి చేసిన దీప్కే కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి నేతృత్వం వహించేందుకు జూన్‌లో భారత్‌కు తిరిగి వచ్చారు. నీట్ పేపర్ లీకేజీపై విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 6వ తేదీన జంతర్ మంతర్ వద్ద ఆయన ఆందోళన ప్రారంభించారు. తొలుత నిరాహార దీక్షగా ప్రారంభమైన ఈ ఉద్యమం దాదాపు రెండు మాసాల వ్యవధిలోనే జాతీయస్థాయిలో ఉద్యమంగా రూపుదిద్దుకున్న సంగతి తెలిసిందే.ప్రభుత్వం తనపై ఏ దర్యాప్తు నిర్వహించాలనుకున్నా అందుకు తాను సిద్ధమేనంటూ దీప్కే ప్రభుత్వాన్ని సవాలు చేశారు. "ఏ వ్యక్తి అయినా ఈ ప్రభుత్వాన్ని సవాలు చేస్తే వెంటనే ఆ వ్యక్తిని వేధించేందుకు ఈడీ, సీబీఐ, ఇతర సంస్థలను పంపిస్తుంది. ఒకవేళ ప్రధాని నా వద్దకు ఈడీని పంపించాలనుకుంటే, ప్రధాని తన డిగ్రీ సర్టిఫికెట్ కాపీని కూడా పంపించాలి. అప్పుడు నేను కూడా నా విద్యా రుణం, స్కాలర్‌షిప్ వివరాలు, డిగ్రీ సర్టిఫికెట్‌ను బహిరంగపరుస్తాను." అని ఆయన ఛత్రపతి శంభాజినగర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ స్పష్టం చేశారు.రాజకీయ పార్టీని ఏర్పాటు చేసే ఉద్దేశం ఉందా అంటూ విలేకర్లు అడిగిన ప్రశ్నపై దీప్కే స్పందిస్తూ, రాజకీయ పార్టీని ఏర్పాటు చేసేందుకు మా కంటే కూడా మీడియా చాలా ఆత్రంగా వుందని వ్యాఖ్యానించారు. "ప్రస్తుతం ఈ దేశంలో వున్న రాజకీయ పార్టీల సంఖ్యను చూసినట్లైతే, మీరు కూడా నిరాశపడి వుంటారని అనిపిస్తోంది. అయినా దీన్ని ఒక సామాజిక ఉద్యమంలా కొనసాగించాలన్నదే మా అభిమతం. దేశంలో ప్రస్తుతమున్న రాజకీయ స్థితిగతులను చూస్తున్నాం కదా, మరో పార్టీని ఏర్పాటు చేసి ఏం లాభం." అని ఆయన వివరించారు. జార్ఖండ్‌లోని విద్యార్థుల ఆందోళనలకు కాక్రోచ్ జనతా పార్టీ మద్దతు వుంటుందని దీప్కే ప్రకటించారు. వారితో తాను మాట్లాడానని చెప్పారు. ఇటీవల నిర్వహించిన ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో అవకతవకలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఆ డిమాండ్లు పరిష్కారమయ్యేవరకు వెనక్కి తగ్గవద్దని వారిని కోరానని చెప్పారు.

# కర్ణాటక కేబినెట్ విస్తరణతో కాంగ్రెస్‌లో తీవ్ర అసమ్మతి

మంత్రి పదవుల ఖరారులో కాంగ్రెస్ అధిష్ఠానం చివరి నిమిషంలో మార్పులు చేయడంతో, పదవులు ఆశించి భంగపడిన పలువురు ఎమ్మెల్యేలు బహిరంగంగానే తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రాజీనామాకు సిద్ధమవగా, మరికొందరి మద్దతుదారులు ఆందోళనలకు దిగారు.

సోమవారం నాడు మొత్తం 20 మంది శాసనసభ్యులతో మంత్రివర్గాన్ని విస్తరించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అయితే, తుది జాబితా నుంచి మంకాల్ ఎస్. వైద్య పేరును తొలగించి, ఆయన స్థానంలో సీనియర్ లింగాయత్ నేత, మాజీ మంత్రి ఎస్.ఎస్. మల్లికార్జున్‌ను చేర్చడం వివాదానికి దారితీసింది. ప్రాంతీయ, సామాజిక సమీకరణాలను సమతుల్యం చేసేందుకే ఈ మార్పు చేసినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.మంత్రి పదవి దక్కకపోవడంపై ఇండి నియోజకవర్గ ఎమ్మెల్యే యశ్వంత్ రాయగౌడ పాటిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరి నిమిషం వరకు హామీ ఇచ్చి మోసం చేశారని, ఇది తనపై జరిగిన పెద్ద కుట్ర అని ఆయన ఆరోపించారు. స్పీకర్‌కు సమర్పించేందుకు తన రాజీనామా లేఖను కూడా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడించారు. మరో ఎమ్మెల్యే, మాజీ మంత్రి బేలూరు గోపాలకృష్ణ సైతం తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. పార్టీకి విధేయులుగా ఉన్న వారిని విస్మరించి, రాజకీయ పలుకుబడి ఉన్న కుటుంబాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఆయన విమర్శించారు.

# జోగినులకు అండగా ప్రభుత్వం

తెలంగాణ ప్రజలందరికీ ఇది అత్యంత శుభదినమని, అమ్మవారి దివ్య ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, విశిష్ట సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతరను ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిందని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కాస్త ఒత్తిడి పెరిగినప్పటికీ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో సేవలందించారని కొనియాడారు.జోగినులకు సమాజంలో తగిన గుర్తింపు కల్పించే దిశగా ప్రభుత్వం సానుకూలంగా అడుగులు వేస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినులను మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ సభ్యులుగా నియమించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయ, హోం, మున్సిపల్ శాఖల సమన్వయంతో బోనాల ఏర్పాట్లను మరింత వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. జోగినులకు అధికారిక గుర్తింపు కల్పించడంపై సంబంధిత శాఖ మంత్రితో చర్చించి త్వరలోనే తుది నిర్ణయం ప్రకటిస్తామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# నిర్దోషిగా బ్రిజ్‌భూషణ్

అవి రుజువైతే ఉరి వేసుకుంటానని. ఈ రోజు కోర్టు నన్ను గౌరవప్రదంగా నిర్దోషిగా తేల్చింది. జరిగిందేదో జరిగిపోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు.డబ్ల్యూఎఫ్ఐ చీఫ్‌గా ఉన్నప్పుడు బ్రిజ్ భూషణ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ పలువురు మహిళా రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. విచారణ పూర్తి చేసిన అనంతరం 2023 జూన్ 15న సుమారు 1500 పేజీల ఛార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు.భారత రెజ్లింగ్ సమాఖ్య అధిపతిగా ఉన్న సమయంలో స్వదేశీ, విదేశీ మహిళా రెజ్లర్ల పట్ల బ్రిజ్ భూషణ్ అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణలు వచ్చాయి. సుదీర్ఘ విచారణ అనంతరం కోర్టు ఆయనను, సహ నిందితుడు వినోద్ తోమర్‌ను నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

మంగళవారం 4 ఆగస్టు 2026

# స్నేహితుల దినోత్సవం వేళ..

## వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జర్నలిజం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..






**వరంగల్, (హనుమకొండ)/ (ప్రజావినికిడి):** అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జర్నలిజం విభాగానికి చెందిన 2012-2015 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కళాశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగింది.ఫ్రెండ్షిప్ డే రోజే పాత మిత్రులందరూ ఒకే వేదికపైకి చేరడంతో కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం, కోలాహలం నెలకొంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జర్నలిజం విభాగ అధ్యాపకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, స్నేహితుల దినోత్సవం రోజున మిత్రులందరూ కలిసి గురువులను స్మరించుకోవడం ఆనందదాయకమన్నారు. 2012-2015 బ్యాచ్ విద్యార్థులు ప్రముఖ టీవీ ఛానళ్లు,డిజిటల్ మీడియా, రాజకీయాల్లో, ఉద్యోగాలు, ఇతర రంగాలలో ఉన్నత స్థానాల్లో స్థిరపడటం కళాశాలకే గర్వకారణమని కొనియాడారు.

అనంతరం పూర్వ విద్యార్థులు కేక్ కట్ చేసి ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కళాశాల రోజుల్లోని తమ మధుర జ్ఞాపకాలను,క్లాస్ రూమ్ ముచ్చట్లను నెమరువేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.

ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగ అధ్యాపకులతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# మైలర్ దేవ్ పల్లి లో ఘనంగా బోనాల వేడుకలు

## పలు దేవాలయాలలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..





**రాజేంద్రనగర్,ఆగస్టు 3, (ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్ర విశిష్ట పండుగ అయిన ఆషాడ బోనాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలర్ దేవ్ పల్లి పరిధిలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం రోజు మైలర్ దేవ్ పల్లి పరిధిలోని పలు అమ్మవారి దేవాలయాలను సందర్శించారు. వివిధ దేవాలయాలకు విచ్చేసిన ఆయన,అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# తల్లిపాలు శిశువుకు తొలి టీకా..

## జీవితాంతం ఆరోగ్యానికి బలమైన పునాది తల్లిపాలు..

## చించోడు వైద్య అధికారి..డాక్టర్ స్రవంతి.. -హెల్త్ ఎడిటర్ జె.శ్రీనివాస్..





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** నియోజకవర్గంలోని ఫరుక్ నగర్ మండలం చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవం లో భాగంగా తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.ప్రతి సంవత్సరము ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహిస్తాము అని ఈ వారవోత్సవం ముఖ్య ఉద్దేశము తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతుందని ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని,మొదటి 6 నెలలు వరకు శిశువుకు తల్లిపాలు తప్పకుండా పట్టించాలి అని చెప్పారు.పాప పుట్టిన వెంటనే వచ్చే మురుపాలు శిశువుకు తొలి. టికా వంటివని,ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తెలియజేశారు.తల్లిపాలు తాగే పిల్లలకు విరేచనాలు,నిమోనియా వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం తక్కువ అని, శిశువు మెదడు ఎదుగుదలకు,శారీరక అదేవిదంగా మానసిక అభివృద్ధికి తల్లిపాలు ఎంతో అవసరమని,తల్లి బిడ్డల మధ్య ప్రేమ అనుబంధం మరింత బలపడుతుందని,తల్లిపాలు ఎల్లప్పుడూ పరిశుభ్రమైనవి అని,ఈ పాలు సరైన ఉష్ణోగ్రతలో ఉంటాయని,వీటికి ఎలాంటి ఖర్చు ఉండదని డాక్టర్ స్రవంతి తెలియజేశారు.తల్లి పాపకు పాలు ఇవ్వడం వలన ప్రసవం తర్వాత గర్భాశయం సాధారణ స్థితికి రావడానికి సహాయపడుతుందన,ప్రసవానంతరశీ రక్తస్రావం తగ్గుతుందని, రొమ్ము క్యాన్సర్లు, అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుందని తల్లి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలియజేశారు. శిశువు పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించాలని, మొదటి ఆరు నెల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి అని,నీరు లేదా ఇతరహారము అవసరము లేదని డాక్టర్ స్రవంతి చెప్పారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, గర్భవతులందరూ అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే బాలామృతము,గుడ్లు అలాగే మురుకులు తప్పకుండా తీసుకొని,తినాలని తెలియజేశారు.వీటివలన తల్లికి, బిడ్డకు కావలసిన పోషకాహారం అందుతుందని చెప్పారు. హెల్త్ సూపర్వైజర్ శ్రీరామ మాట్లాడుతూ, తల్లులందరూ పాప పుట్టిన వెంటనే మరుపాలు తప్పకుండా తాపించాలని,కాన్పు అయిన తర్వాత పిల్లలందరికీ వ్యాధినిరోధక టీకాలు తప్పకుండా ఇప్పించాలని తెలియజేశారు.తరువాత హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ గర్భవతులు అందరూ కూడా పోషకాహారము భుజించాలి అని,గర్భవతులు మామూలుగా స్త్రీలు తీసుకునే ఆహారము కంటే ఎక్కువ హారము, ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తీసుకోవాలని, ఎందుకు అనగా తల్లికి మరియు గర్భంలో ఉన్న శిశువుకు శక్తి కావాలంటే ఎక్కువ హారం తీసుకోవాలని చెప్పారు. తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు,పాలు, గుడ్లు వంటి పోషక ఆహారాలు తీసుకోవాలని, పోషకాహారము తీసుకోవడం వలన కాన్పు సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగమని తల్లీ,బిడ్డ క్షేమంగా ఉంటారని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు,హెల్త్ సూపర్వైజర్ శ్రీరమ, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్ పుష్ప, ఏఎన్ఎంలు మధువాణి,లలిత,ఆశలు,గర్భవతులు బాలింత తల్లులు పాల్గొన్నారు.

# దుండిగల్ గ్రామంలో రూ.70 లక్షల సిఎంసి నిధులతో యు జిడిపనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ గ్రామం,296వ డివిజన్‌లో ఉన్న డ్రైనేజీ,మౌలిక సదుపాయాల సమస్యలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి రాగా, ఆయన ప్రత్యేక చొరవతో సిఎంసి నిధుల నుంచి రూ.70 లక్షలు మంజూరయ్యాయి.ఈ నిధులతో దుండిగల్ గ్రామంలో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించడంతో పాటు దుండిగల్ గ్రామం,296వ డివిజన్ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు అమరం ముత్యం రెడ్డి,మాజీ సర్పంచ్ కావలి గణేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుల ప్రేమ్ కుమార్ పటేల్, కావలి శశి కుమార్,ఆకుల మధు,చిన్న ముత్యం రెడ్డి, బిక్షపతి రెడ్డి, ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ నూతన భవనం మంజూరు కోసం ఎస్ఎఫ్ఐ పాదయాత్ర

## ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి ఎండి అతీక్ అహ్మద్





**వాజేడు,ఆగస్టు 4,(ప్రజావినికిడి)** :వెంకటాపురం మండల కేంద్రంలోని బీసీ విద్యార్థుల కోసం నూతన హాస్టల్ భవనాన్ని తక్షణమే మంజూరు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అఖిల భారత సహాయ కార్యదర్శి ఎండి అతీక్ అహ్మద్ డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమైంది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని పేద,గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సరైన హాస్టల్ వసతి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బీసీ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నూతన హాస్టల్ భవనాన్ని ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా కళాశాల విద్యార్థుల కోసం కళాశాల సమయాలకు అనుగుణంగా ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యార్థులందరికీ పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించాలని, హాస్టళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్,భద్రత వంటి కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవితేజ, రవి,జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు, బట్ట స్వామి, రవికుమార్, సంతోష్,జిల్లా కమిటీ సభ్యులు వంశీ,డేవిడ్, సందేశ్,చరణ్, సాక్షిత్ తదితరులు పాల్గొన్నారు

# లారీ డ్రైవర్ల నిరీక్షణకు ఏడు రోజులు







**వాజేడు,ఆగస్టు 4,(ప్రజావినికిడి):** గోదావరి ఉప్పొంగి నేటికీ ఎనిమిది రోజులు ఆ రోజు నుండి ఈరోజు వరకు లారీ డ్రైవర్స్ ఇంటికి ఎప్పుడు చేరుతామో అని బిక్కు బిక్కుమంటూ చీకుపల్లి, పెద్దగొల్లగూడెం ఇసుక వాగు వద్ద ఎదురు చూస్తూన్నారు,ఎవరు కనిపించినా అన్న ఈ రోడ్డు ఎప్పుడు పోస్తారు మీరు ఇక్కడి వాళ్ళే కదా మీరు కాంటాక్ట్ ని అడగండి మీరు చెపితే పని ప్రారంభిస్తారు, అంటూ అందరిని అడుగుతున్నారు మండలంలో దర్మవరం,ఇసుక తోలకపోవడానికి గత నెల 27,తేదినా కనీసం 200,లారీలు వచ్చాయి కానీ భారీ వర్షాల కారణంగా ఇసుక లోడు కాలేదు గమ్యానికి పోవాలి అంటే గోదావరి అడ్డుపడింది,గత ఏడు రోజులగా రోడ్లు పై చాలా ఇబ్బందులు పడుతున్నాం, అని వాళ్ళ గోడు చెప్పుకుంటుంన్నారు, మంగళవారం తాత్కాలిక రోడ్డు నిర్మాణం జరుగుతుంది అని తెల్వడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు మరి మంగళవారం పూర్తి అవుతుందో వేసి చూద్దాం..

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక




# హైదరాబాద్‌రంగారెడ్డిమహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ ముమ్మర కసరత్తు..

## పోటీలో అనేక మంది ఉన్నా ప్రధానంగా ఆ నలుగురు బలమైన అభ్యర్థులపై దృష్టి..

**హైదరాబాద్,ఆగస్టు 3,(ప్రజావినికిడి):** వచ్చే మార్చిలో జరగనున్న హైదరాబాద్ రంగారెడ్డిమహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో పాటు భారతీయ జనతా పార్టీ కూడా ఈ స్థానాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది.ప్రస్తుతం బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ప్రజా సమస్యలపై చురుకుగా కనిపించలేదనే అభిప్రాయం పట్టభద్రులలో పెరుగుతోందని బీజేపీ వర్గాలుపేర్కొంటున్నాయి.గతంలో బీఆర్ఎస్ అధికార అహంకారం, భారీ ధనబలం మధ్య కూడా బీజేపీ సిద్ధాంతపరమైన నాయకుడు ఎన్.రామచందర్ రావు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారని,ఈసారి పరిస్థితులు మారాయని పార్టీ నాయకులు భావిస్తున్నారు.యువత, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలు ప్రధాన చర్చగా మారిన నేపథ్యంలో ప్రజల్లో గుర్తింపు కలిగిన, సిద్ధాంతపరంగా స్పష్టత ఉన్న, బలంగా మాట్లాడగల నాయకుడిని ఎంపిక చేయాలనే అభిప్రాయం బీజేపీ అంతర్గత వర్గాల్లో వ్యక్తమవుతోంది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో పార్టీ స్వరాన్ని బలంగా వినిపించే నాయకత్వం అవసరమనే చర్చ కొనసాగుతోంది.ప్రధానంగా వినిపిస్తున్న నలుగురు బలమైన అభ్యర్థులు,నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,పి.భాస్కర్ యోగి,ఎస్.మల్లారెడ్డి సుధాకర్ రావు..పార్టీ పట్ల విధేయత,సమాజం పట్ల అవగాహన పై విశ్లేషణాత్మక కథనం.



ఆధ్యాత్మికవేత్త భాస్కరయోగి



బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి



డాక్టర్ ఎస్. మల్లారెడ్డి



బిజెపి నేత సుధాకర్ రావు

### బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజా జీవితంలోకి వచ్చిన ఆయన 2007,2011 టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప తేడాతో పరాజయం పాలయ్యారు. 2014,2018లో షాద్‌నగర్ నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు.2023 ఎన్నికల్లో పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేశారు.నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి..విద్యార్థి దశ నుంచే ఏబీవీపీ నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయన ఆర్ఎస్ఎస్ భావజాలంతో బీజేపీలో పోరాట నాయకుడిగా ఎదిగారు. తెలంగాణ విమోచన యాత్ర ద్వారా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా జరపాలనే అంశాన్ని ఢిల్లీ స్థాయికి తీసుకెళ్లిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. విద్యా రంగంలో అనేక విద్యాసంస్థలను స్థాపించి వేలాది మందికి విద్య అందించడంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలతో విస్తృత సంబంధాలు కలిగి ఉన్నారు.

### రచయిత,వక్త డాక్టర్ పి. భాస్కరయోగి.

రచయిత,వక్త, కాలమిస్ట్‌గా గుర్తింపు పొందిన ఆయన హిందుత్వ, జాతీయవాద భావజాల ప్రచారంలో చురుకుగా ఉన్నారు. జూనియర్ కళాశాల ఉపన్యాసకుడిగాఉపాధ్యాయ వర్గాలతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. ఆర్ఎస్ఎస్ అనేక ఆధ్యాత్మిక సంస్థలతో అనుబంధం ఆయనకు ప్రత్యేక బలం.

### బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి

బీజేపీ సీనియర్ నాయకుడైన ఆయన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. రాష్ట్ర స్థాయి బీజేపీ నాయకత్వంతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటం ఆయనకు బలంగా కనిపిస్తోంది.

### బిజెపి నేత సుధాకర్ రావు

కొల్లాపూర్ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆయన విద్యుత్ శాఖలో పనిచేసి ఉద్యోగ సంఘ నాయకుడిగా గుర్తింపు పొందారు. ఉద్యోగ వర్గాల్లో అనుభవం, సంఘ పరిచయం ఆయనకు అనుకూల అంశాలుగా భావిస్తున్నారు.ఇవే కాక మరికొంతమంది నాయకుల పేర్లు వినిపిస్తున్నప్పటికీ,పార్టీతో సుదీర్ఘ అనుబంధం, సిద్ధాంతపరమైన నిబద్ధత,ప్రజల్లో గుర్తింపు, ఉద్యమ అనుభవం వంటి అంశాలకే ఈసారి అధిక ప్రాధాన్యం దక్కే అవకాశముందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.

**ప్రజల్లో గుర్తింపు ఉన్న నాయకుడే కావాలనే డిమాండ్**

ప్రస్తుతం బీజేపీకి శాసనమండలిలో ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నప్పటికీ,ప్రజా వేదికలపై బలంగా వినిపించే నాయకత్వం ఇంకా అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నిరుద్యోగం, విద్య,యువత సమస్యలను సమర్థంగా ప్రస్తావించే, వామపక్ష మేధావుల వాదనలను ఎదుర్కోగల మేధోసామర్థ్యం కలిగిన అభ్యర్థి అవసరమని కిందిస్థాయి కార్యకర్తలు కోరుతున్నారు.

**కాంగ్రెస్ బీఆర్ఎస్ వ్యూహాలు**

కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థిని పరిశీలిస్తున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ మాత్రం ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ధనబలం వినియోగించినా గెలవాలనే లక్ష్యంతో కసరత్తు చేస్తున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

**బీజేపీకి సిద్ధాంత ఆధారిత అవకాశం**

గతంలో తక్కువ ధనబలంతోనే రామచందర్ రావు బలమైన పోటీ ఇచ్చారని, ఈసారి ప్రజా వ్యతిరేకత, యువతలో మారుతున్న రాజకీయ భావజాలం, సిద్ధాంతపరమైన ఓటు సమీకరణం కలిసి వస్తే బీజేపీకి అనుకూల పరిస్థితులు ఏర్పడవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మొత్తంగా హైదరాబాద్‌రంగారెడ్డిమహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ డబ్బు ప్రభావం కంటే సిద్ధాంతం,గుర్తింపు,ప్రజా స్వరం అనే ఫార్ములాపై ముందుకు వెళ్లే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పార్టీ కార్యకర్తలు,కిందిస్థాయి నాయకత్వం కూడా ఇదే అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేస్తోంది.ఈ నేపథ్యంలో బీజేపీ తుది అభ్యర్థి ఎంపికపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది

---

## ప్రభుత్వ పాఠశాలలోవిద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ..

### పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం డి.పోచంపల్లికి నివాసులు బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి నిర్వహించిన నోట్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నోట్‌బుక్‌ల పంపిణీ ద్వారా విద్యార్థులకు అండగా నిలిచేందుకు బొంగునూరు విష్ణువర్ధన్ రెడ్డి చేపట్టిన ఈ మంచి కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, దృఢ సంకల్పంతో చదువును కొనసాగించేలా ప్రోత్సహించడంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్తుకు విద్యే పునాది అని తెలిపారు. విద్యార్థులు అంకితభావంతో చదువుకోవాలని, తమకు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి,జక్కుల శ్రీనివాస్ యాదవ్,కోల సాయి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రెటరీ కోల్తూర్ మల్లేష్ ముదిరాజ్,ఎక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, నాయకులు బిక్షపతి గౌడ్,ఈ శ్రీనివాస్,దార మహేష్, పలువురు స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం ఎండోమెంట్ సెల్ కార్యవర్గం ఏర్పాటు



**మహేశ్వరం,(ప్రజావినికిడి):** మహేశ్వరం నియోజకవర్గం లోని బిజెపి ఎండోమెంట్ సెల్ లో బిజెపి ఎండోమెంట్ సెల్ కార్యవర్గం ఏర్పాటులో భాగంగా గన్నోజు చంద్రశేఖర్ ఆచారి బిజెపి ఎండోమెంట్ సెల్ మహేశ్వరం నియోజకవర్గం సహా సమన్వయకర్త గా గన్నోజు చంద్రశేఖర ఆచారి ని నియమించడం జరిగింది ఇందులో డివిజన్ ఇన్చార్జిలు గా 58 భాగంలో బడంగ్పేట్ మున్సిపాలిటీ లో కె.నాగభూషణం మరియు శాఖ రామ్ గోపాల్ ను నియమించడం జరిగింది. అదేవిధంగా 59వ డివిజన్ ఇన్చార్జిగా ఫిరంగి స్వర్ణా చారి ని నియమించడం జరిగింది. ఇందుకుగాను పార్టీ స్టేట్ కన్వీనర్ అన్నవజ్జుల సూర్య ప్రకాష్ వారిచే నియామక పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధార్మిక, ఆధ్యాత్మిక సేవలను విజయవంతం చేయుటలో ఈ కమిటీ నియమాలను ఆచరిస్తూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ ఆలయాల అభివృద్ధికి భక్తులకు పురజనులకు అందుబాటులో ఉంటూ తమ సేవలు అందించగలని తెలియజేశారు.

## సీఎస్కేలో పెరిగిన దౌర్జన్యాలు..

**షాద్ నగర్ బిజెపి నేత అందే బాబయ్య**

**బీరప్ప దేవాలయ నిర్మాణాల కూల్చివేతపై ఆగ్రహం..**

**దేవాలయాల జోలికి వస్తే మిమ్మల్నే కూల్చివేస్తాం అంటూ హెచ్చరిక..**

**సంఘటన స్థలాన్ని సందర్శించిన బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ..**

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో కలిసి సంఘటన స్థల పరిశీలన..**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):** కురువ గొల్లల ఇష్టదైవం బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణాలను కూల్చివేస్తే సహించబోమని ఇలాంటి పనులు చేపడితే వారిని వారి వ్యాపారాలను సైతం తాము కూల్చుతామని

షాద్ నగర్ బిజెపి నేత అందే బాబయ్య హెచ్చరించారు.

సోమవారం సాయంత్రం స్థానిక సీఎస్కే విల్లాస్ వెంచర్లో కొందరు బీరప్ప దేవాలయ నిర్మాణాలకు సంబంధించిన పిల్లర్లు స్టీల్ ధ్వంసం చేయడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కురువ గొల్లలతోపాటు గ్రామ పెద్దలతో ఆయనతోపాటు బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణతో కలిసి హాజరయ్యారు. వాస్తవాలు వారితో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు.

తనకు 67 ఏళ్ల వయసు ఉందని తన తండ్రులు తాతలు పుట్టనపటికే ఇక్కడ బీరప్ప దేవాలయం ఉండేదని ఒకప్పటి వల్లభాపురం ప్రాంతం ఇదని అన్నారు. ఈ సంఘటన క్షమించరాని నేరమని అన్నారు.సీఎస్కే ప్రాంతంలో అక్రమాలు దౌర్జన్యాలు ఎక్కువగా మితిమీరిపోయాయని ఇలాగే చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తమ దేవాలయాల జోలికి వస్తే వారి వ్యాపారాలను వారినిం కూల్చివేస్తామంటూ సీఎస్కే యాజమాన్యాన్ని అందే బాబయ్య హెచ్చరించారు.

బీరప్ప దేవాలయానికి సంబంధించిన 10 గుంటల స్థలాన్ని స్థానికులకు అప్పజెప్పకుండా మాయమాటలు చెప్పి నమ్మించి ఎవరికీ తెలియకుండా అక్రమ పద్ధతుల ద్వారా ఇతరులకు ఇళ్ల స్థలాలు చేసే విక్రయించారని ఇది చాలా దారుణం అని ఆందోళన వ్యక్తం చేశారు.ఇక్కడ బీరప్ప దేవాలయ భూమిని ప్లాటుగా చేసి విక్రయించిన సంఘటనలో సీఎస్కే యాజమాన్యం వెంటనే స్పందించి అమ్మిన వారికి వేరే చోట ప్లాట్లు చూపించాలని ఈ భూమి జోలికి వస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. అదేవిధంగా కొంతమంది రైతులు భూమి విక్రయించకపోయిన వారి స్థలాలను లేవట్లుగా చూపించడం అత్యంత దారుణమని అన్నారు ఈ అక్రమాలపై హెచ్ఎండిఏ తో పాటు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కూడా తాను ఫిర్యాదు చేస్తానని అధికారులు కూడా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. దేవాలయ స్థలంలో పిల్లలను ధ్వంసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని బాబయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో కలిసి సంఘటన స్థలంలో పరిశీలనలు జరిపారు.ఇక్కడ దేవాలయ నిర్మాణానికి పూర్తిస్థాయిలో అందరు సహకరించేలా చర్యలు తీసుకోవాలని అంజయ్యను కూడా బాబయ్య కోరారు.





# బీరప్ప స్వామి దేవాలయం కూల్చివేత దారుణం..

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆగ్రహం..
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజా ఆందోళన తప్పదని హెచ్చరిక..
వందల ఏళ్ల చరిత్ర ఉన్న బీరప్ప దేవాలయం కూల్చివేతపై ఆవేదన..
దేవాలయ పిల్లర్లు,స్టీల్ తొలగించడం భక్తుల మనోభావాలకు దెబ్బ..
సీఎస్కే విల్లాస్ వెంచర్‌లో భూములపై అక్రమాల ఆరోపణలు..
భూమి అమ్మకపోయినా రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్న?
లేఅవుట్లకు అనుమతుల ముందు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి..
ధనవంతుల మాటలు విని ప్రజలకు అన్యాయం చేయొద్దని అధికారులకు సూచన..
దేవాలయాలపై దాడులు సహించబోమన్న మాజీ ఎమ్మెల్యే..
ప్రజల్లో నమ్మకం కలిగేలా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..








**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్‌నగర్ పట్టణంలోని సీఎస్కే విల్లాస్ వెంచర్‌లో బీరప్ప స్వామి దేవాలయం నిర్మాణాలను కూల్చివేయడం పట్ల షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత వై. అంజయ్య యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం ఆయన సంఘటన స్థలాన్ని సందర్శించి కూల్చివేసిన దేవాలయ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు,పార్టీ శ్రేణులు ఆయన వెంట పాల్గొన్నారు.

దేవాలయం కూల్చివేత జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన అంజయ్య యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారం చేయడం తప్పు కాదని,కానీ ప్రజలను, రైతులను భయభ్రాంతులకు గురిచేసి మోసపూరితంగా భూములను స్వాధీనం చేసుకుని లేఅవుట్లు వేయడం దారుణమని అన్నారు. ఫరూక్‌నగర్ ప్రాంతంలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన బీరప్ప గడ్డ, కురుమ కులస్థుల ఇష్టదైవమైన బీరప్ప స్వామి దేవాలయాన్ని కూల్చివేయడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. పట్టపగలు దేవాలయాలను కూల్చివేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు. తమ తాతలు, తండ్రుల కాలంలో నిర్మించిన దేవాలయాన్ని నేడు కూల్చివేయడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయానికి సంబంధించిన పిల్లర్లు,స్టీల్ సామగ్రిని కూడా దౌర్జన్యంగా తొలగించడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని అన్నారు.

**వెంచర్ భూములపైనా అక్రమాల ఆరోపణలు**

సీఎస్కే విల్లాస్ వెంచర్‌లో పలువురు రైతుల భూములను కూడా అక్రమంగా స్వాధీనం చేసుకున్నట్లు తన దృష్టికి వస్తోందని అంజయ్య యాదవ్ ఆరోపించారు. పక్కనే ఉన్న రైతు తన భూమిని అమ్మకపోయినా, రిజిస్ట్రేషన్ చేయించకపోయినా ఆ భూమిని కూడా లేఅవుట్ చేసినట్టు ఉందని,ఇలాంటి అక్రమాలు ఎన్ని జరిగాయో అధికారులు విచారణ చేసి బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

**అధికారుల నిర్లక్ష్యమే కారణం**

వెంచర్లకు లేఅవుట్ అనుమతులు మంజూరు చేసే ముందు అధికారులు క్షేత్రస్థాయిలో ఎందుకు పరిశీలించడం లేదని ప్రశ్నించారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా ధనవంతులు చెప్పిన మాటలు నమ్మి ప్రజలకు అన్యాయం చేయడం సరికాదన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు.

**పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలి**

బీరప్ప దేవాలయం కూల్చివేత ఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయడమే కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య డిమాండ్ చేశారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోకపోతే ప్రజల్లో అసహనం, ఆగ్రహం పెరిగి ఆందోళనలు చెలరేగే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాంటి పరిస్థితులు తలెత్తక ముందే ప్రభుత్వం, పోలీసులు స్పందించాలని కోరారు.

దేవాలయాలపై దాడులు జరిగితే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించిన ఆయన,భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. పోలీసులు వెంటనే స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ అధికారులు కూడా సంఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు.

న్యాయపోరాటంతో పాటు ప్రజా ఉద్యమం కూడా

మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, ఈ వ్యవహారంలో న్యాయపరంగా పోరాటం చేయడంతో పాటు అవసరమైతే ప్రజా ఉద్యమాన్ని కూడా చేపడతామని స్పష్టం చేశారు. కొంతమంది రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో లేఅవుట్లు వేస్తున్నారని, ఇలాంటి అక్రమ పద్ధతుల్లో కొందరు సిద్ధహస్తులుగా మారారని ఆరోపించారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు.చివరగా, దేవాలయాలపైనే ఇలాంటి దాడులు జరిగితే ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవుతారని, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే ప్రజల్లో నమ్మకం ఏర్పడుతుందని అన్నారు. లేదంటే సమాజంలో ఘర్షణలకు దారితీసే పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, ప్రభుత్వం, పోలీసులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అందే బాబాయ్య, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్ ఎస్పీ శివ, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, మాజీ కౌన్సిలర్ జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్,రవి యాదవ్, నందిగామ శ్రీనివాస్, బిక్షపతి,చెర్క శివ,పాండు, సాయి తదితరులు, కుర్వ సంఘం నాయకులు పాల్గొన్నారు

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు (ఆగస్టు 1 నుండి 7 వరకు) సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో మహిళాభివృద్ధి అలాగే శిశు సంక్షేమ శాఖ రూపొందించిన పోస్టర్లను నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ సి.నారాయణ రెడ్డి,ఐ.ఏ.ఎస్. ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీమతి కిరణ్మయి, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి శాంతి శ్రీ,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డి ఎం & హెచ్ ఓ) శ్రీమతి స్వర్ణలత, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శ్రీ సునీల్,వివిధ శాఖల జిల్లా అధికారులు, సీడీపీఓ లు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది మరియు డిహెచ్ఈ డబుల్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని, పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పుట్టినప్పటి నుండి మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం తగిన పౌష్టికాహారంతో పాటు రెండు సంవత్సరాల వయస్సు వరకు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు అవసరమైన సంపూర్ణ పోషకాలను అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించి,



అనేక అంటువ్యాధుల నుండి రక్షిస్తాయని తెలిపారు.అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ ఏడాది ప్రపంచ తల్లిపాల వారోత్సవాల థీమ్– తల్లిపాలకు ప్రాధాన్యత ఇద్దాం.. సుస్థిరమైన సహాయ వ్యవస్థలను ఏర్పాటు చేద్దాం.. అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చేర్చేందుకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీమతి కిరణ్మయి మాట్లాడుతూ, తల్లిపాలు ఇవ్వడం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మరియు ప్రభుత్వ ఉమ్మడి బాధ్యత అని అన్నారు. ప్రతి శిశువుకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలంటే తల్లిపాల ప్రాధాన్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించి,



తల్లులకు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి శాంతి మాట్లాడుతూ, మహిళాభివృద్ధి అలాగే శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి 7 వరకు జిల్లా, మండల,గ్రామ స్థాయిలలో ర్యాలీలు, అవగాహన సదస్సులు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు వారి కుటుంబ సభ్యులు తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి, పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలిచ్చే అలవాటును ప్రోత్సహించాలనిఅలాగే మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలే అందించాలని కోరారు.

## రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించండి : సీఎం చంద్రబాబు

**అమరావతి ఆగస్టు 3,(ప్రజావినికిడి):**
రవాణా శాఖలో అనవసర నిబంధనలను తక్షణమే తొలగించాలని, టెక్నాలజీని పూర్తిస్థాయిలో ఉపయోగించి ప్రజలకు సులభతరమైన, అవినీతి రహిత సేవలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్‌లో సోమవారం వివిధ శాఖల పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖలో చేపట్టాల్సిన సంస్కరణలపై సీఎం కీలక సూచనలు చేశారు.రవాణా శాఖలో సంస్కరణలకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 24 గంటల్లో డీమ్డ్ రిజిస్ట్రేషన్ విధానం, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ ఏర్పాటు, ఫారం-5బీ వంటి పరీక్షల తొలగింపు ద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా చూడవచ్చని తెలిపారు. ఈ చర్యలతో ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. దశలవారీగా ఈ సంస్కరణలను అమలు చేసేందుకు తాము ప్రణాళిక సిద్ధం చేశామని అధికారులు చెప్పగా, వీలైనంత త్వరగా అనవసర నిబంధనలను తొలగించి, ప్రజలకు ఇబ్బందులు లేని వ్యవస్థను రూపొందించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.ఈ సమీక్షలో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై కూడా సీఎం సుదీర్ఘంగా చర్చించారు. ఎల్ నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని, ఈ సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రిజర్వాయర్లలో నీటి లభ్యతను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నందున కృష్ణా బేసిన్‌లోకి నీటి లభ్యత పెరిగే అవకాశం ఉందని, కృష్ణా, గోదావరి నదుల నుంచి వచ్చే వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా సమర్థవంతమైన నీటి నిర్వహణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.వర్షాభావం కారణంగా భవిష్యత్తులో పశుగ్రాసం కొరత ఏర్పడే అవకాశం ఉందని, దీనికి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి నాణ్యతను తరచూ పరీక్షించాలని, ల్యాబ్ నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణికి 102 ఫిర్యాదులు..

### ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి..





**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
ప్రజావాణిలో మొత్తం 102 ఫిర్యాదుల స్వీకరణ..
రెవెన్యూ శాఖకు 33,ఇతర శాఖలకు 69 వినతులు..
అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశం
ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచన

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 102 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి దృష్టికి



తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందుతున్న ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత గడువు లోగా పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని తెలిపారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు చెందిన 33, ఇతర శాఖలకు చెందిన 69, మొత్తం 102 దరఖాస్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి,జిల్లా రెవెన్యూ అధికారి శారద,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు చెల్లించకపోతే మిలిటెంట్ పోరాటం: ఆర్.కృష్ణయ్య



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఎంపీ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపులో జాప్యం కొనసాగితే మిలిటెంట్ పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. బీసీ విద్యార్థి సంఘం సోమవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల గురించి ప్రశ్నిస్తే తాను ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నానని, కాబట్టి ఏపీలోనే పోరాటం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం బాధాకరమని ఆర్.కృష్ణయ్య విమర్శించారు.ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొంత బకాయి ఉన్నప్పటికీ అక్కడ అమలవుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం మెరుగ్గా ఉందని అన్నారు. విద్యార్థుల పూర్తి ఫీజును అక్కడ ప్రభుత్వం భరిస్తోందని చెప్పారు. తెలంగాణలో మాత్రం ఇంజినీరింగ్ విద్యార్థులకు రూ.35 వేలు, డిగ్రీ విద్యార్థులకు రూ.15 వేలు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ తరహాలో విద్యార్థుల పూర్తి ఫీజును ప్రభుత్వమే భరించే విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బకాయిల విడుదలతో పాటు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# కూటమి వేరు.. ప్రభుత్వం వేరు

## : మాజీ సీఎం సంచలన వ్యాఖ్యలు

**అమరావతి ఆగస్టు 3,(ప్రజావినికిడి):**

ఏపీలో కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నీటి వివాదాల విషయంలో సుతిమెత్తగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇది సరికాదన్నారు. ఎక్కడ ఎలా వ్యవహరిస్తే.. న్యాయం జరుగుతుందో అలానే వ్యవహరించాలని సూచించారు. ఈ విషయంలో మొహమాటాలకు తావులేదన్నారు. పొత్తులు పెట్టుకోవడం, కూటమి కట్టడం వంటివి ఎన్నికల వరకు పరిమితం కావాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రజల మేలు, రాష్ట్రాభివృద్ధిపైనే దృష్టి పెట్టాలన్నారు.



నేను గతంలోనే.. రాష్ట్రం విడిపోతే.. నీటి యుద్ధాలు తప్పవని తాను గతంలోనే చెప్పానని కిరణ్‌కుమార్‌రెడ్డి మరోసారి చెప్పు కొచ్చారు. కానీ, ఆ నాడు తన మాటను వినిపించుకోలేదన్నారు. రాష్ట్ర విభజన సమయంలోనే నీటి విభజన చేసి ఉంటే ఇప్పుడు సమస్యలు ఉండేవి కావని తెలిపారు. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అప్రకటిత యుద్ధం లాంటిది జరుగుతోందని.. ఆయన సంచలన వ్యాఖ్య చేశారు. నీటి విషయంలో ఎవరికి వారు పట్టుదలత పోతే అది రాజకీయంగా కూడా నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు.గోదావరి, కృష్ణా జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రంపై ఏపీ ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. అయితే.. కూటమిలో ఉన్నారు కాబట్టి.. ఒత్తిడి తీసుకురాలేమని అనుకుంటే పొరపాటేనని చెప్పారు. బీహార్‌లోనూ జేడీయూ పొత్తులోనే ఉందని.. అయినా అక్కడ కావాల్సినవి సాధించుకుంటున్నారని తెలిపారు. అలానే.. ఏపీలో కూటమిని ఎన్నికల వరకు పరిమితం చేసి.. ప్రస్తుతం ఇదొక ప్రభుత్వం అనేకోణంలో ఆలోచన చేయాలని సూచించారు. "కూటమిలో పార్టీలు వేరు.. ప్రభుత్వాలు వేరు. రైతుల ప్రయోజనాలు కాపాడటం ఏపీ ప్రభుత్వం బాధ్యత" అని వ్యాఖ్యానించారు.

గోదావరి, కృష్ణా జలాలపై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు కలిసి కూర్చుని మాట్లాడుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని కిరణ్‌కుమార్ రెడ్డి సూచించారు. పోలవరం పూర్తిస్థాయిలో నిర్మించకపోతే విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉండదన్నారు. ఈ నేపథ్యంలో ఒడిశా, ఛత్తీస్ గఢ్ లో పోలవరం కోసం భూసేకరణ చేయాల్సి ఉందని తెలిపారు. అవసరమైతే.. ఏపీ ప్రభుత్వం ఒడిశా, ఛత్తీస్ గఢ్ తో సంప్రదింపులు జరపాలని సూచించారు. ఒడిశాలో భూసేకరణకు అవసరమైతే ఏపీ ప్రభుత్వం ఎక్కువ పరిహారం ఇవ్వాలని మాజీ సీఎం సూచించారు. కృష్ణా జలాల విషయంలో తెలుగు రాష్ట్రాలకు డబుల్ పంచ్ పడబోతుందని, బ్రిజేష్ కుమార్ ట్రైబ్యు నల్ అమల్లోకి వస్తే కృష్ణా జలాల్లో ఏపీకి 277 టీఎంసీలు, తెలంగాణకు 97 టీఎంసీల మేరకు నష్టం వాటిల్లు తుందని కిరణ్ కుమార్ చెప్పారు. దీనిపై ఉమ్మడిగా స్పందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పార్టీలను ప్రభుత్వంగా చూడకూడదని.. ఆయన రెండు రాష్ట్రాలకు సూచించారు.

## అయోధ్య ట్రస్ట్‌లో మరో కీలక పరిణామం..

### తప్పుకున్న ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత భయ్యాజీ జోషి




**ఆగస్టు 3,(ప్రజావినికిడి):**

అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత సురేశ్ భయ్యాజీ జోషి ట్రస్ట్ సంరక్షకుడి బాధ్యతల నుంచి వైదొలగారు. రామ మందిరానికి వచ్చిన విరాళాల దుర్వినియోగం, నిధుల మళ్లింపు ఆరోపణలపై వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ మార్పు చోటుచేసుకోవడం గమనార్హం. అయితే, తాను అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి తప్పుకుంటున్నట్లు 78 ఏళ్ల జోషి స్పష్టం చేశారు. 2026 జూన్ లో వెలుగులోకి వచ్చిన విరాళాల అక్రమాల ఆరోపణలతో ట్రస్ట్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరిపి, ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నగదు కానుకల నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన ఎనిమిది మందిని అరెస్ట్ చేసి, వారి నుంచి దాదాపు రూ. 80 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివాదానికి నైతిక బాధ్యత వహిస్తూ అప్పటి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రా ఇప్పటికే తమ పదవులకు రాజీనామా చేశారు. భయ్యాజీ జోషి 2009 నుంచి 2021 వరకు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. గతంలో రామజన్మభూమికి సంబంధించిన భూముల కొనుగోళ్లలో అవకతవకల ఆరోపణలు వచ్చినప్పుడు ఆయన్ను ట్రస్ట్ పాట్రన్‌గా నియమించారు. ఆయన పాత్ర ప్రధానంగా తెరవెనుక సలహాలకే పరిమితమైంది. విరాళాల వివాదం పార్లమెంటులోనూ అధికార, విపక్షాల మధ్య తీవ్ర చర్చకు దారితీయగా, పారదర్శక విచారణకు సహకరిస్తామని, విరాళాల నిర్వహణలో సంస్కరణలు చేపడుతున్నామని ట్రస్ట్ ప్రకటించింది.

## నెల గరిష్ఠానికి రూపాయి..

### ఊరటనిచ్చిన ముడి చమురు ధరలు

**ఆగస్టు 3,(ప్రజావినికిడి):**




అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా తగ్గడంతో సోమవారం నాడు డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ పుంజుకుంది. దాదాపు నెల రోజుల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. ట్రేడింగ్‌లో రూపాయి విలువ 0.3 శాతం బలపడి 95.13 వద్ద నిలిచింది. గత సెషన్‌లో ఇది 95.38 వద్ద ముగియగా, గత వారం రోజుల్లోనే రూపాయి విలువ 1 శాతానికి పైగా పెరగడం గమనార్హం.ఇరాన్‌తో ఘర్షణను ముగించేందుకు ఒక ఒప్పందం కుదరవచ్చన్న ఆశలతో ముడి చమురు ధరలు 7 శాతం వరకు పడిపోయాయి. ఇరాన్‌పై కొత్తగా దాడులు చేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విముఖత చూపడంతో క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ధర సుమారు 5 శాతం తగ్గి బ్యారెల్‌కు 83.5 డాలర్లకు చేరింది. అదేవిధంగా యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) క్రూడ్ ధర 7 శాతం క్షీణించి 79 డాలర్ల కంటే దిగువకు పడిపోయింది.దీనికి తోడు భారత్‌లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహం పెరగడం కూడా రూపాయికి బలాన్నిచ్చింది. జులై నెలలో విదేశీ పెట్టుబడిదారులు భారత ఈక్విటీ మార్కెట్లలో నికర కొనుగోలుదారులుగా నిలిచారు. గత ఫిబ్రవరి తర్వాత ఇలా జరగడం ఇదే తొలిసారి. అంతేకాకుండా, గత నెలలో భారత ప్రభుత్వం ప్రకటించిన చర్యల వల్ల దేశంలోకి మొత్తం 41 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి.ముడి చమురు ధరలు తగ్గడం వల్ల భారత్ ద్రవ్యోల్బణం, దిగుమతుల భారం తగ్గుతుందన్న అంచనాలతో రూపాయి బలపడిందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు రూపాయి విలువ 97 స్థాయిని దాటి పడిపోకుండా ఆర్‌బీఐ దాదాపు ప్రతిరోజూ డాలర్లను విక్రయించడం కూడా మద్దతుగా నిలిచింది. దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా లాభాల్లో ట్రేడ్ అవడం సానుకూల ప్రభావం చూపింది.

## ప్రపంచంలోనే అతిపెద్ద కెమెరాతో అంతరిక్ష అద్భుతం..

### కళ్లుచెదిరే కొత్త చిత్రం విడుదల

**ఆగస్టు 3,(ప్రజావినికిడి):**



ఖగోళ శాస్త్రవేత్తలు విశ్వానికి సంబంధించిన ఒక అద్భుతమైన, అత్యంత స్పష్టమైన చిత్రాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. ఇందులో 5 లక్షలకు పైగా గెలాక్సీలు, 50,000 నక్షత్రాలు నిక్షిప్తమై ఉన్నాయి. ప్రపంచంలోనే ఇప్పటివరకు నిర్మించిన అతిపెద్ద డిజిటల్ కెమెరా అయిన 3200-మెగాపిక్సెల్ ఎల్ఎస్ఎస్‌టీ కెమెరా సహాయంతో ఈ చిత్రాన్ని బంధించారు. ఈ భారీ కెమెరా చిలీలోని వెరా సి. రూబిన్ అబ్జర్వేటరీలో ఉంది. సుమారు ఒక చిన్న కారు పరిమాణంలో, దాదాపు 3000 కిలోల బరువుతో ఉండే ఈ కెమెరాను అక్కడి 8.4-మీటర్ల సిమోనీ సర్వే టెలిస్కోప్‌కు అమర్చారు. నెలల తరబడి వందలాది చిత్రాలను తీసి, వాటన్నింటినీ ఒకదానితో ఒకటి కలపడం ద్వారా ఈ తుది చిత్రాన్ని రూపొందించారు. ఈ ప్రక్రియ వల్ల చాలా దూరంలో ఉన్న మసక కాంతి కూడా ఎంతో స్పష్టంగా కనిపించి, విశ్వంలోని నిర్మాణాలు వివరంగా ఆవిష్కృతమయ్యాయి.మన పాలపుంతకు చాలా దూరంలో ఉన్న 'కాస్మోస్' (జూరామీరా) అనే సువిశాల అంతరిక్ష ప్రాంతాన్ని ఈ కెమెరా లక్ష్యంగా చేసుకుంది. ఈ ప్రాంతం నుంచి విశ్వాన్ని మరింత స్పష్టంగా చూసేందుకు వీలుంటుంది. ఈ చిత్రంలో సర్పిలాకార, దీర్ఘవృత్తాకార గెలాక్సీలతో పాటు, ఒకదానితో ఒకటి ఢీకొంటున్న గెలాక్సీలు, పురాతన గెలాక్సీలు కూడా కనిపిస్తున్నాయి.ఈ మైలురాయి 'లెగసీ సర్వే ఆఫ్ స్పేస్ అండ్ టైమ్' (ఎల్ఎస్ఎస్‌టీ) అనే పదేళ్ల ప్రాజెక్టులో భాగం. ఈ దశాబ్ద కాలంలో ఈ కెమెరా దక్షిణార్ధ గోళంలోని ఆకాశాన్ని నిరంతరం స్కాన్ చేసి, కోట్ల సంఖ్యలో ఖగోళ వస్తువులను మ్యాపింగ్ చేయనుంది. "ఇది రూబిన్ అబ్జర్వేటరీకి ఆరంభం మాత్రమే. రాబోయే కొన్నేళ్లలో ఈ ప్రాంతాన్ని పదేపదే పరిశీలించడం ద్వారా సూపర్‌నోవాల వంటి అనేక మార్పులను గుర్తించవచ్చు" అని అబ్జర్వేటరీ డైరెక్టర్ బాబ్ బ్లమ్ తెలిపారు.ఇటీవల చిలీలోని కోక్వింబో ప్రాంతాన్ని తుపానులు అతలాకుతలం చేసిన నేపథ్యంలో, అక్కడి ప్రజలకు సంఘీభావంగా ఈ చిత్రాన్ని అంకితం చేస్తున్నట్లు బాబ్ బ్లమ్ ప్రకటించారు. "దశాబ్దాలుగా మాకు మద్దతు ఇస్తున్న ఆ ప్రాంత ప్రజలకు కృతజ్ఞతగా ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

# టీడీపీ వర్సెస్ వైసీపీ

## : సొంత నిర్ణయాలే చేటు తెస్తున్నాయా ..!

**అమరావతి ఆగస్టు 3,(ప్రజావినికిడి):**

: టీడీపీ అధికారంలో ఉన్న పార్టీ. సో.. నాయకుల్లో కొంత మేరకు పదవులు దక్కలేదనో.. లేక ఆధిపత్య ఆకాంక్షలతోనో అసంతృప్తి నెలకొంది. దీనిని సరిచేసేందుకు పార్టీ అధినేత ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే.. చిత్రంగా వైసీపీలో కూడా ఇలాంటి పరిస్థితే నెలకొంది. పలు నియోజకవర్గాల్లో నాయకులు అసంతృప్తితో ఉన్నారు. గెలిచిన, ఓడిన ఎమ్మెల్యేలు అనే తేడా లేకుండా.. వైసీపీలోనూ నాయకులు అధిష్టానం తీసుకునే నిర్ణయాలపై అక్కసు వెళ్లగక్కుతున్నారు.



భారీ వర్షాలకు కరుగుతున్న కొండలు రెండు పార్టీల్లోనూ ఇదేతరహా రాజకీయాలు కనిపిస్తున్నాయి. టీడీపీ విషయానికి వస్తే.. పదవులు ఈ తరహా చర్చకు దారి తీస్తున్నాయి. తాము చెప్పిన వారికి కనీసం నామినేటెడ్ పదవులు కూడా దక్కడం లేదని వాపోతున్నవారు టీడీపీలో ఎక్కువగా కనిపిస్తున్నారు. దీంతో పాటు.. పొరుగు పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని.. పదవులు కట్టబెడుతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. ఇది ఇప్పుడు నాలుగు గోడలు దాటి.. బహిరంగ వేదికలపైకి చేరుకుంది.

ఇక, వైసీపీలోనూ ఇలాంటి పరిస్థితే నెలకొంది. కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌లను నియమిస్తూ.. ఇటీవల జగన్ నిర్ణయించారు. అయితే.. ఇలాంటి నియామకాలు చేపట్టేప్పుడు కనీసం తమకు ఒక్క మాట కూడా చెప్పడం లేదని సీనియర్ నాయకులు చెబుతున్నారు. తమకు ఎలాంటి ప్రమేయం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఇలా అయితే.. ఎలా? అంటూ.. పార్టీ సీనియర్లను వారు ప్రశ్నిస్తున్నారు. గూడూరు, రేపల్లె సహా.. పలు నియోజకవర్గాల్లో పార్టీ ఈ తరహా సమస్యలు ఎదుర్కొంటోంది.

# వాహనాలు పరస్పరం మాట్లాడుకునేలా..

## అత్యాధునిక భద్రతా వ్యవస్థకు కేంద్రం ప్రతిపాదన

**వాహనాలకు వీ2వీ వ్యవస్థపై కేంద్రం ముసాయిదా నోటిఫికేషన్**

**2027 అక్టోబర్ నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చేలా ప్రతిపాదన**

**2028 అక్టోబర్ నుంచి పలు వాహనాలకు వీ2వీ తప్పనిసరి**

**వేగం, దిశ వంటి సమాచారం పరస్పరం పంచుకోనున్న వాహనాలు**

**ప్రమాదాలపై ముందుగానే డ్రైవర్లకు హెచ్చరికలు**

**ఏడీఏఎస్ భద్రతా వ్యవస్థలకు వీ2వీ తోడ్పాటు**



**ఆగస్టు 3,(ప్రజావినికిడి):**

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వాహనాల మధ్య నేరుగా సమాచారం పంచుకునే వెహికల్ టు వెహికల్ (వీ2వీ) కమ్యూనికేషన్ వ్యవస్థను దశలవారీగా అమలు చేయాలని రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ సోమవారం ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సాంకేతికత అమల్లోకి వస్తే వేగం, దిశ, స్థానం వంటి వివరాలను వాహనాలు ఒకదానితో మరొటి పంచుకుని ప్రమాదాలపై ముందుగానే హెచ్చరికలు ఇవ్వగలవు.

ప్రతిపాదన ప్రకారం 2027 అక్టోబర్ 1 నుంచి తయారయ్యే వీ2వీ సదుపాయం ఉన్న వాహనాలు ఏఐఎస్-230 ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. 2028 అక్టోబర్ 1 నుంచి ఎల్, ఎం, ఎన్ కేటగిరీల్లోని అన్ని వాహనాలకు ఈ వ్యవస్థ తప్పనిసరి చేయాలని కేంద్రం ప్రతిపాదించింది.

కొత్త నిబంధనల అమలుకు ముందు వాహన తయారీ సంస్థలు, ఇతర భాగస్వాములు అవసరమైన ఏర్పాట్లు చేసుకునేందుకు తగిన సమయం కల్పించేందుకే దశలవారీ అమలు విధానాన్ని ఎంచుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

వీ2వీ సాంకేతికతతో సమీపంలో ఉన్న వాహనాలు వేగం, స్థానం, ప్రయాణ దిశ, వేగం పెరగడం లేదా తగ్గడం వంటి సమాచారాన్ని తక్షణమే పరస్పరం పంచుకుంటాయి. దీంతో ముందున్న వాహనం ఒక్కసారిగా బ్రేక్ వేయడం, ఢీకొనే ప్రమాదం, అసురక్షిత లేన్ మార్పు, అత్యవసర సేవల వాహనం సమీపిస్తున్న సందర్భాల్లో డ్రైవర్‌కు ముందుగానే హెచ్చరిక అందుతుంది.

ఈ వ్యవస్థ కంటికి కనిపించని దూరంలో ఉన్న వాహనాల సమాచారాన్ని కూడా అందించగలదని కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం ఉన్న భద్రతా వ్యవస్థలు, అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్) సామర్థ్యాన్ని ఇది మరింత పెంచుతుందని వివరించింది. దీంతో ప్రమాదాలను ముందుగానే అరికట్టడం సులభమవుతుందని అభిప్రాయపడింది.

భారత రహదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఏఐఎస్-230 ప్రామాణికత ఆధారంగా వీ2వీ వ్యవస్థల పనితీరు, భద్రత, సాంకేతిక ప్రమాణాలు, పర్యావరణ అంశాలకు సంబంధించిన కనీస నిబంధనలను పొందుపరిచారు. 5.875 గిగాహెర్ట్జ్ నుంచి 5.925 గిగాహెర్ట్జ్ ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌లో పనిచేసే 'సెల్యులార్ వెహికల్ టు ఎవ్రీథింగ్' సాంకేతికత ఆధారిత ఆన్‌బోర్డ్ యూనిట్లకు ఈ ప్రమాణాలు వర్తిస్తాయి.

# టీమిండియాలో సంజూ శాంసన్ శకం ముగిసిందా..



అపారమైన ప్రతిభ ఉన్నా అదృష్టం ఏమాత్రం కలిసిరాని భారత క్రికెటర్లలో సంజూ శాంసన్ పేరు ముందు వరుసలో ఉంటుంది. తాజాగా జట్టులో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జాతీయ జట్టులో అతని ప్రయాణం దాదాపు ముగిసినట్లే అనిపిస్తోంది. కుర్రాళ్ల రాక, వరుస వైఫల్యాలతో అతని పునరాగమనం ఇప్పుడు కత్తిమీద సాములా మారింది. సెలెక్టర్లు సైతం అతడిని పక్కనపెట్టడమే మంచిదనే కఠిన నిర్ణయానికి వచ్చేసినట్లు స్పష్టంగా అర్థమవుతోంది. నిలకడలేమి.. అతిపెద్ద శత్రువు..సంజూ శాంసన్ బ్యాటింగ్ శైలి చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. అద్భుతమైన టైమింగ్, కళ్లు చెదిరే షాట్లతో మైదానంలో పరుగుల వరద పారించగల సత్తా అతడి సొంతం. అయితే జాతీయ జట్టు తరపున ఆడుతున్నప్పుడు నిలకడ లేకపోవడం అతడికి అతిపెద్ద మైనస్‌గా మారింది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా ఏటా అదరగొట్టే ఈ కేరళ కుర్రాడు.. టీమిండియా జెర్సీ వేసుకున్నాక మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నాడు. వచ్చిన అడపా దడపా అవకాశాలను రెండు చేతులా ఒడిసిపట్టుకోవడంలో దారుణంగా విఫలమయ్యాడు. కొన్ని మ్యాచుల్లో అద్భుతంగా ఆడినా.. ఆ వెంటనే వరుసగా తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడం అతడి కెరీర్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. ముఖ్యమైన ద్వైపాక్షిక సిరీస్‌లలో తనదైన మార్క్ చూపించలేకపోవడంతో సెలెక్టర్ల దృష్టిలో పడలేకపోయాడు. కేవలం అడపాదడపా మెరుపులు మాత్రమే జాతీయ జట్టులో సుదీర్ఘకాలం పాటు నిలబెట్టలేవన్న కఠిన వాస్తవం అతడికి ఇప్పుడు నెమ్మదిగా అర్థమవుతోంది.కుర్రాళ్ల రాకతో పెరిగిన తీవ్ర పోటీ.ప్రస్తుతం భారత క్రికెట్‌లో యువ రక్తం ఉరకలేస్తోంది. ముఖ్యంగా టాప్ ఆర్డర్, వికెట్ కీపర్ స్థానాలకు విపరీతమైన పోటీ నెలకొంది. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్ లాంటి కుర్రాళ్లు ఓపెనర్లుగా జట్టులో పాతుకుపోయారు. ఇక వికెట్ కీపర్ల విషయానికొస్తే.. భయంకరమైన రోడ్డు ప్రమాదం తర్వాత అద్భుతంగా పునరాగమనం చేసిన రిషబ్ పంత్ మేనేజ్‌మెంట్ తొలి ఎంపికగా మారాడు. మరోవైపు ఇషాన్ కిషన్, ధ్రువ్ జురెల్ లాంటి ప్రతిభావంతులు సైతం తమ వంతు అవకాశాల కోసం వేచిచూస్తున్నారు. మిడిలార్డర్‌లో రింకూ సింగ్, శివమ్ దూబే లాంటి హిట్టర్లు తమ స్థానాలను సుస్థిరం చేసుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ముప్పై ఏళ్లకు చేరువవుతున్న సంజూ శాంసన్‌కు తుది జట్టులో చోటు దక్కడం ఒక కలలాగే మిగిలిపోయేలా కనిపిస్తోంది. జట్టులోని ప్రతి స్థానానికి ఇద్దరు ముగ్గురు ఆటగాళ్లు పోటీపడుతున్న ప్రస్తుత తరుణంలో ఒకప్పటిలా ఫామ్ లేకున్నా అవకాశాలు దక్కడం అసాధ్యం.కొత్త మేనేజ్‌మెంట్ ప్రణాళికల్లో లేనట్లేనా?టీమిండియాలో ఇప్పుడు

# భారత్‌లో బంగారం ధర రూ.37,000 మేర తగ్గినా, ప్రజలు ఎందుకు కొనడం లేదు..



ప్రజలకు బంగారంపై విరక్తి కలిగిందా? లేక ఏడాది పాటు బంగారం కొనుగోలుకు దూరంగా ఉండాలన్న ప్రధాని మోదీ విజ్ఞప్తిని మరీ సీరియస్‌గా తీసుకున్నారా? గణాంకాలు కూడా దాదాపు ఇలాంటి విషయాన్నే సూచిస్తున్నాయి. బంగారం చౌకగా లభిస్తున్నప్పటికీ, ప్రజలు దానికి దూరంగా ఉంటున్నారు. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ వారి 2026 రెండవ త్రైమాసిక నివేదిక ప్రకారం, బంగారం డిమాండ్ 6 శాతం మేర పడిపోయింది. ప్రజలు బంగారం కొనడానికి వెనుకాడుతున్నారు.

డబ్ల్యూజీసీ నివేదిక ప్రకారం, ఏప్రిల్-జూన్ 2026 త్రైమాసికంలో భారతదేశంలో బంగారం డిమాండ్ గతేడాదితో పోలిస్తే 6% తగ్గి 131.4 టన్నులకు పడిపోయింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో బంగారం డిమాండ్ 139.7 టన్నులకు చేరుకుంది. బంగారం ధరల విషయానికొస్తే, జనవరి నుంచి ధర రూ.37,000 మేర తగ్గింది. బంగారం ధరలు పడిపోయినప్పటికీ, డిమాండ్‌లో ఎలాంటి మార్పు లేదు. ఆభరణాల డిమాండ్ 15% కంటే ఎక్కువగా తగ్గి, 88.8 టన్నుల నుంచి 75.1 టన్నులకు పడిపోయింది.

బంగారం ఎంత చౌకగా మారింది?

ఇరాన్ యుద్ధం, పెరుగుతున్న ముడి చమురు ధరలు బంగారం ధరలపై గణనీయమైన ఒత్తిడిని తెచ్చిపెట్టాయి. ముడి చమురు ధరలు వేగంగా పడిపోతున్నాయి. జనవరి 29న, 10 గ్రాముల బంగారం ధర రూ.1.79 లక్షలకు చేరి గరిష్ట స్థాయికి చేరుకుంది. కానీ అప్పటి నుండి బంగారం ధర క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర రూ.1.42 లక్షలకు చేరింది. అంటే, యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి 10 గ్రాముల బంగారం ధర సుమారుగా రూ.37,000 మేర తగ్గిపోయింది. సాధారణంగా ధరలు తగ్గిన తర్వాత కొనుగోళ్లు పెరుగుతాయి. కానీ భారతదేశంలో బంగారం డిమాండ్ గణనీయంగా పడిపోయింది.భారతదేశంలో బంగారం డిమాండ్ తగ్గడానికి కారణం ఏమిటి?బంగారం దిగుమతులపై పెరిగిన పన్ను: గల్ఫ్ యుద్ధ సమయంలో ప్రభుత్వం బంగారంపై దిగుమతి సుంకాన్ని 6% నుండి 15%కి పెంచింది. దీనివల్ల బంగారం దిగుమతుల వ్యయం పెరిగి, కొనుగోళ్లు మందగించాయి. ఏప్రిల్-జూన్ 2026 త్రైమాసికంలో బంగారం దిగుమతులు గతేడాదితో పోలిస్తే 23% తగ్గి 98.1 టన్నులకు పడిపోయాయి.ప్రధాని మోదీ విజ్ఞప్తి ప్రభావం చూపింది: ఏడాది పాటు బంగారం కొనుగోలుకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బంగారం దిగుమతులపై వెచ్చించే విదేశీ మారక నిల్వల భారాన్ని తగ్గించేందుకు ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ప్రధాని విజ్ఞప్తి

# జియో యూజర్లకు భారీ గుడ్‌న్యూస్.




రిలయన్స్ జియో తన లక్షలాది మంది వినియోగదారులకు ఒక అద్భుతమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది. రిలయన్స్ జియో రూ.10,000 విలువైన కొత్త 'ఫ్రీడమ్ ఆఫర్'ను ప్రారంభించింది. ఇది గృహ వినియోగదారుల కోసం ఉద్దేశించిన ఒక కొత్త ప్లాన్. ఈ గృహ విభాగంలో ఫైబర్, ఎయిర్‌ఫైబర్ రెండూ ఉంటాయి. ఈ ప్లాన్ జియో వెబ్‌సైట్, మొబైల్ యాప్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. దీనిని 2026 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రవేశపెట్టారు. భారతదేశానికి ఎంతో ప్రత్యేకమైన ఈ రోజుకు ముందే రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం ఈ ఆఫర్‌ను సైలెంట్‌గా ప్రవేశపెట్టింది. ఈ ప్యాక్ ఆసక్తికరంగా ఉంది. ఎందుకంటే ఇది 15 నెలల సర్వీస్ వ్యాలిడిటీని అందిస్తుంది. ఇది కాకుండా, 15 నెలల సర్వీస్ వ్యాలిడిటీని అందించే మరో బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ జియో వద్ద లేదు. ఈ బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ ప్రయోజనాలను తెలుసుకుందాం.రిలయన్స్ జియో తన రూ.10,000 ఫ్రీడమ్ ప్యాక్‌తో 15 నెలల సర్వీస్ వ్యాలిడిటీని అందిస్తోంది. ఈ బ్రాడ్‌బ్యాండ్ ప్యాక్ డౌన్‌లోడ్, అప్‌లోడ్ రెండింటికీ 100వీఎజూం వేగవంతమైన ఇంటర్నెట్ స్పీడ్‌ను అందిస్తుంది. వినియోగదారులకు ఉచిత వాయిస్ కాలింగ్ కూడా లభిస్తుంది. అదనంగా, ఈ ప్లాన్ 1,000కు పైగా టీవీ ఛానెళ్లకు యాక్సెస్‌ను కూడా అందిస్తుంది. వీటిని వారు జియోటీవీ యాప్ ద్వారా చూడవచ్చు. మంచి విషయం ఏమిటంటే, వీటన్నిటి కోసం కస్టమర్లు కేవలం ఒకేసారి చెల్లింపు చేస్తే సరిపోతుంది. ఈ ప్లాన్‌లు ప్రత్యేకంగా ఒకేసారి చెల్లింపును ఇష్టపడేవారి కోసం, తరచుగా రీఛార్జ్‌ల ఇబ్బందిని కోరుకోని వారి కోసం రూపొందించింది.ఈ ప్లాన్‌తో పాటు అనేక ఉచిత ఌు (ఓవర్-ది-టాప్) సబ్‌స్క్రిప్షన్‌లు లభిస్తాయి. వీటిలో జియోహాట్‌స్టార్, సోనీలివ్, జీ5, సన్‌నెక్స్ట్, హోయ్‌చోయ్, డిస్కవరీం, టైమ్స్‌ప్లే, తరంగ్‌ప్లస్, ఈరోస్‌నౌ, లయన్స్‌గేట్ ప్లే, షెమరూమీ, ఈటీవీ విన్ ఉన్నాయి. ఈ 12 ఌు ప్రయోజనాలు, వినియోగదారులు తమకు

# టీమిండియాలోకి దేశవాళీ సంచలనం ఎంట్రీ.. ఎందుకో తెలుసా?



శ్రీలంకతో త్వరలో జరగబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు టీమిండియాకు భారీ షాక్ తగిలింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మోకాలి గాయం తగ్గకపోవడంతో ఈ పర్యటనకు దూరం కానున్నాడు. బిసిసిఐ వైద్యాధికారుల సూచనల మేరకు బుమ్రా స్థానంలో జమ్మూ కాశ్మీర్ పేస్ ఆల్‌రౌండర్ ఆకిబ్ నబీని జట్టులోకి తీసుకునేందుకు రంగం సిద్ధమైంది.ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ సమయంలో జస్ప్రీత్ బుమ్రా ఎడమ మోకాలికి గాయమైంది. ఫిట్‌నెస్ సాధిస్తాడనే నమ్మకంతో శ్రీలంక పర్యటనకు ఎంపిక చేసినప్పటికీ, బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో అతడు బౌలింగ్ ప్రాక్టీస్ ప్రారంభించలేదు. రాబోయే ముఖ్యమైన మ్యాచ్‌లను దృష్టిలో ఉంచుకొని బుమ్రాపై అనవసర ఒత్తిడి తేకూడదని బిసిసిఐ వైద్య బృందం నిర్ణయించింది. వైద్యుల సలహా మేరకు అతడికి మరికొంత విశ్రాంతి నివ్వాలని సెలెక్టర్లు భావించారు.జమ్మూ కాశ్మీర్ సంచలనం ఆకిబ్ నబీకి ఊహించని ఛాన్స్..బుమ్రా దూరమవ్వడంతో జమ్మూ కాశ్మీర్‌కు చెందిన 29 ఏళ్ల పేస్ ఆల్‌రౌండర్ ఆకిబ్ నబీకి జాతీయ జట్టు నుంచి పిలుపు రావడం దాదాపు ఖాయమైంది. పర్వేజ్ రసూల్, ఉమ్రాన్ మాలిక్ తర్వాత జమ్మూ కాశ్మీర్ ప్రాంతం ఆధారంగా టీమిండియాకు ప్రాతినిధ్యం వహించనున్న మూడో ఆటగాడిగా నబీ నిలవనున్నాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో అతడు కనబరిచిన అద్భుతమైన ప్రదర్శనే అతడిని ఈ స్థాయికి తీసుకెళ్లింది.

# దేశంలో పెరిగిన బొగ్గు ఉత్పత్తి.. రవాణా సామర్థ్యం



దేశానికి విద్యుత్ వెలుగులు.. దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కోల్ రంగం.. బొగ్గు ఉత్పత్తి.. రవాణాలో దూసుకుపోతంది. 2025 జులై నెలతో పోలిస్తే, జూలై 2026లో భారతదేశ బొగ్గు ఉత్పత్తి 7.51 శాతం వృద్ధిని నమోదు చేసింది. జూలై లో దేశంలో మొత్తం బొగ్గు ఉత్పత్తి 69.75 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది జూలై 2025లో ఉత్పత్తి అయిన 64.88 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ. గత నెల బొగ్గు రవాణా గతేడాదితో పోలిస్తే 17.34 శాతం బలమైన వృద్ధిని కనబరిచింది. గత సంవత్సరం 73.57 మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ఈసారి ఇది 86.33 మెట్రిక్ టన్నులకు చేరుకుంది.బొగ్గు ఉత్పత్తి, రవాణాలో చోటు చేసుకుంటున్న వృద్ధి, బొగ్గు రంగంలో స్థిరమైన సరఫరా కార్యాచరణ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ నిరంతర నిబద్ధత ప్రయత్నాలను స్పష్టం చేస్తుంది. 2026-27 ఆర్థిక సంవండియా లిమిటెడ్ బొగ్గు రవాణా కూడా 6.81 శాతం వృద్ధిని నమోదు చేసింది.సుస్థిర వృద్ధిని త్సరంలో జూలై వరకు బొగ్గు ఉత్పత్తి 302.24 మెట్రిక్ టన్నులుగా ఉండగా, బొగ్గు రవాణా 354.70 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 5.87 శాతం వృద్ధిని నమోదు చేసింది.కోల్ ఇండియా లిమిటెడ్ ద్వారా జూలై ఉత్పత్తి గణాంకాలకు 50.35 మెట్రిక్ టన్నులు ఉండగా గతేడాదితో పోలిస్తే 8.42 వృద్ధిని సాధించింది. కోల్ ఇండియా లిమిటెడ్ జూలైలో 63.67 మెట్రిక్ టన్నుల బొగ్గును రవాణా చేసింది. 2025 జూలైలో రవాణా చేసిన బొగ్గుతో పోలిస్తే 17.43 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే, 2026-27 ఆర్థిక సంవత్సరంలో జూలై వరకు కోల్ ఇండియా లిమిటెడ్ బొగ్గు రవాణా కూడా 6.81 శాతం వృద్ధిని నమోదు చేసింది.సుస్థిర వృద్ధిని సాధించడం, బొగ్గు లభ్యతను మెరుగుపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం వంటి వాటికి బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రాధాన్యతగా తీసుకుంది. భవిష్యత్తులో భారతదేశ వృద్ధిని మరింత ముందుకు నడిపించడంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

# టీమిండియా హెడ్ కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్



భారత క్రికెట్ జట్టుకు కొత్త హెడ్ కోచ్ అవసరమా? గౌతమ్ గంభీర్ స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్‌కు పగ్గాలు అప్పగించాలా? జింబాబ్వేపై 3-0 తేడాతో సిరీస్ క్లీన్ స్వీప్ చేయడంతో సోషల్ మీడియాలో ఈ చర్చ తీవ్రమైంది. ఇంగ్లండ్‌లో ఘోర పరాజయాల తర్వాత, యువ జట్టును లక్ష్మణ్ విజయపథంలో నడిపించిన తీరు సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.ఇంగ్లండ్ పర్యటనలో నిరాశ.. జింబాబ్వేలో రికార్డు విజయం..ఇటీవల ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో భారత జట్టు పేలవ ప్రదర్శనతో తీవ్ర నిరాశకు గురిచేసింది. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో 4-0 తేడాతో వైట్‌వాష్ కావడంతో పాటు వన్డే సిరీస్‌ను సైతం కోల్పోయింది. ఐర్లాండ్‌పై కూడా ఓటమి పాలుకావడంతో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆ పీడకల లాంటి ఇంగ్లండ్ టూర్ తర్వాత, గంభీర్ సహా సీనియర్ సహాయక సిబ్బందికి బీసీసీఐ విశ్రాంతినిచ్చింది. ఈ నేపథ్యంలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌కు స్టాండ్-ఇన్ కోచ్‌గా వెళ్లిన వీవీఎస్ లక్ష్మణ్.. యువకులతో నిండిన జట్టును అద్భుతంగా నడిపించాడు. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో బరిలోకి దిగిన భారత కుర్రాళ్లు ఏకంగా 3-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి పాత పరాజయాలకు ప్రతీకారం తీర్చుకున్నారు.

ఇది కూడా చదవండి: చైనా గడ్డపై తెలుగమ్మాయి గర్జన.. వరల్డ్ కప్‌లో ఈషా సింగ్‌కు స్వర్ణం, మను భాకర్‌కు కాంస్యం!

నెట్టింట వైరల్‌గా మారిన డ్రెస్సింగ్ రూమ్ వీడియో..జింబాబ్వేపై అద్భుత విజయానంతరం బీసీసీఐ ఒక వీడియోను సోషల్ మీడియాలో పంచుకుంది. అందులో సిరీస్ విజయం తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, కోచ్ వీవీఎస్ లక్ష్మణ్ ఒకరినొకరు ప్రశంసించుకోవడం కనిపించింది. ఆపత్కాలంలో జట్టును అద్భుతంగా నడిపించిన లక్ష్మణ్ క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపిన తీరును నెటిజన్లు ఆకాశానికెత్తుతున్నారు. ఇంగ్లండ్ టూర్‌లోని నెగిటివ్ వాతావరణం నుంచి కుర్రాళ్లను బయటకు తీసుకువచ్చి, వారికి పూర్తి స్వేచ్ఛనిచ్చిన విధానం అద్భుతమని కితాబిస్తున్నారు. ఈ వీడియో క్షణాల్లో వైరల్‌గా మారడంతో, సోషల్ మీడియాలో గంభీర్ వర్సెస్ లక్ష్మణ్ అనే సరికొత్త చర్చకు తెరలేచింది.గంభీర్‌ను తప్పించి లక్ష్మణ్‌ను తీసుకురావాలన్న ఫ్యాన్స్..

జింబాబ్వే సిరీస్ విజయం తర్వాత అభిమానులు గంభీర్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి హెడ్ కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్‌ను వెంటనే నియమించాలంటూ బీసీసీఐకి సూచిస్తున్నారు. ప్రశాంతమైన వాతావరణంతో ఆటగాళ్లను ప్రోత్సహించడం లక్ష్మణ్ శైలి అని, గంభీర్ తీవ్రమైన స్వభావం జట్టుకు నష్టం

# బాక్సాఫీస్ వద్ద స్పైడర్ మ్యాన్ ప్రభంజనం..

## ప్రపంచవ్యాప్తంగా వసూళ్ల సునామీ



మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ నిర్మించిన 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' చిత్రం ప్రపంచ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ సినిమా తొలి వారాంతంలోనే ప్రపంచవ్యాప్తంగా 927 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 8,830 కోట్లు) వసూళ్లతో ఆల్ టైమ్ రెండో అతిపెద్ద గ్లోబల్ ఓపెనింగ్‌గా రికార్డుల్లోకి ఎక్కింది. 2019లో విడుదలైన 'ఎవెంజర్స్: ఎండ్‌గేమ్' 1.2 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 11 వేల కోట్లు) వసూళ్లతో ఇప్పటికీ అగ్రస్థానంలో కొనసాగుతోంది.టామ్ హాలండ్, జెండయా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం జూలై 30వ తేదీన విడుదలైంది. కేవలం అమెరికా, కెనడాల్లోనే 355 మిలియన్ డాలర్లు వసూలు చేసి, అక్కడ కూడా రెండో అతిపెద్ద డొమెస్టిక్ ఓపెనింగ్‌ను నమోదు చేసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ఈ చిత్రం 572 మిలియన్ డాలర్ల భారీ కలెక్షన్లను సాధించింది. అత్యధికంగా చైనాలో 121 మిలియన్ డాలర్లు వసూలు కాగా, యూకే (49 మిలియన్ డాలర్లు), మెక్సికో (38.3 మిలియన్లు డాలర్లు), భారత్ (31.8 మిలియన్ డాలర్లు) వంటి దేశాల్లోనూ అద్భుతమైన వసూళ్లు సాధించింది.డెస్టిన్ డేనియల్ క్రెటన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా సుమారు 225 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 2,100 కోట్లు) భారీ బడ్జెట్‌తో తెరకెక్కింది. అయితే, విడుదలైన తొలి వారాంతంలోనే ఈ చిత్రం నిర్మాణ వ్యయాన్ని మించి భారీ లాభాల బాట పట్టింది. సానుకూల సమీక్షలు, బలమైన అడ్వాన్స్ బుకింగ్స్ ఈ సినిమా ఘన విజయానికి దోహదపడ్డాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ విజయంతో స్పైడర్ మ్యాన్ ఫ్రాంచైజీ మొత్తం వసూళ్లు 10 బిలియన్ డాలర్ల మార్కుకు మరింత చేరువయ్యాయి.

# భీమవరంలో 'కొరియన్ కనకరాజు' సందడి..




ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మిస్తున్న కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు' ప్రీ రిలీజ్ వేడుకకు రంగం సిద్ధమైంది. ఈ కార్యక్రమాన్ని రేపు (ఆగస్టు 4) పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 4:30 గంటల నుంచి ఈ వేడుక జరగనున్నట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. 'కొరియన్ కనకరాజు' చిత్రానికి మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తుండగా, రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ అందిస్తున్న సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని భావిస్తున్నారు. సినిమా విడుదలకు ముందు ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను భారీ ఎత్తున ప్లాన్ చేశారు. ఈ వేడుకలో చిత్ర హీరో, హీరోయిన్లు సహా ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొని సందడి చేయనున్నారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తోంది.ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి అంచనాలను నెలకొల్పిన 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. భీమవరంలో జరగనున్న ఈ వేడుకతో సినిమాపై అంచనాలు మరింత పెరగనున్నాయని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ ఈవెంట్ కోసం చిత్ర యూనిట్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.కాగా, ఈ సినిమా ప్రి రిలీజ్ వేడుకకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా వస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. పవన్ ఇటీవల భుజానికి సర్జరీ చేయించుకున్న నేపథ్యంలో, ఆయన ఇంకా బ్యాండేజ్ తోనే కనిపిస్తున్నారు. దాంతో, ఈ ప్రైవేటు కార్యక్రమానికి ఆయన హాజరయ్యే అవకాశాలు చాలా తక్కువ.



# శూర్పణఖ పాత్రను ఎందుకు అంగీకరించారు?

## రకుల్ ప్రీత్ సింగ్ ఆసక్తికర సమాధానం

నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ'లో శూర్పణఖ పాత్రలో నటిస్తున్న రకుల్ ప్రీత్ సింగ్ తన పాత్ర ఎంపికపై స్పందించింది. సాధారణంగా ఒకే సంఘటనతో శూర్పణఖను గుర్తు చేసుకుంటారని, కానీ ఆమె పాత్రలో అంతకంటే ఎక్కువ లోతు ఉందని చెప్పింది. అలాంటి సంక్లిష్ట పాత్రలు నటిగా తనకు ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తాయని వెల్లడించింది.ఇటీవల రకుల్‌కు ఓ అభిమాని బహిరంగ లేఖ రాశారు. శూర్పణఖ పాత్రను అంగీకరించినందుకు ఆమెను అభినందించింది. రామాయణంలో ఈ పాత్రను చాలామంది ఒక సంఘటనతోనే గుర్తు పెట్టుకున్నా, కథ గమనాన్ని మలుపు తిప్పిన కీలక పాత్రల్లో శూర్పణఖ ఒకరని పేర్కొంది. ఇలాంటి పాత్రను పోషించేందుకు ప్రేరణ ఏంటని ప్రశ్నించింది.ఆ లేఖకు రకుల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించింది. శూర్పణఖ పాత్రలోని సంక్లిష్టతే తనను ఎక్కువగా ఆకర్షించిందని చెప్పింది. చరిత్ర ఆమెను ఒక సందర్భంతో మాత్రమే గుర్తుంచుకుందని, కానీ ఆమె కథలో ఇంకా ఎన్నో కోణాలు ఉన్నాయని పేర్కొంది.ప్రేక్షకుల అభిప్రాయాలను సవాలు చేసే పాత్రల్లో నటించడం తనకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని రకుల్ తెలిపింది. 'రామాయణ' విడుదలైన తర్వాత ప్రేక్షకులు శూర్పణఖ పాత్రను కొత్త కోణంలో అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేసింది.

నితీశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డీఎన్‌ఈజీ సంస్థలు, యశ్‌కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌తో కలిసి నిర్మిస్తున్నాయి. 'రామాయణ: పార్ట్1' వచ్చే ఏడాది దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# హీరోలు, నిర్మాతల నిర్లక్ష్యమే ఇండస్ట్రీని ముంచుతోంది: రామ్ గోపాల్ వర్మ





ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గత కొంత కాలంగా సినిమాలు తగ్గించినప్పటికీ, తన ట్రేడ్ మార్క్ వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో సినీ పరిశ్రమ పరిస్థితులపై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న అసలు సమస్య ఫ్లాప్ సినిమాలు కాదని, సరైన ప్లానింగ్ లేకపోవడం, నిర్మాణ సమయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడమేనని ఆయన కుండబద్దలు కొట్టారు.ఈ సందర్భంగా ఒక ఉదాహరణను ప్రస్తావిస్తూ... టాలీవుడ్‌లోని ఒక టాప్ హీరోయిన్ సినిమా షూటింగ్ కోసం ఏకంగా 10 రోజుల పాటు సెట్స్‌లోనే ఉండిపోయారని, అయితే ప్రణాళికా లోపం వల్ల ఆమె కేవలం ఒక్క రోజు మాత్రమే షూటింగ్‌లో పాల్గొనాల్సి వచ్చిందని తెలిపారు. పని చేసిన రోజు ఒక్కటే అయినా, ఆమె ఒప్పందం ప్రకారం పూర్తి పారితోషికం వసూలు చేసుకున్నారని ఆర్జీవీ వెల్లడించారు. ఇలాంటి ప్రణాళిక లేని మేనేజ్‌మెంట్ వల్ల నిర్మాతలు అనవసరంగా భారీగా నష్టపోతున్నారని ఆయన విశ్లేషించారు.అంతేకాకుండా ఫ్లాప్ సినిమాల వల్ల సినీ పరిశ్రమకు జరిగే మేలు గురించి చెబుతూ వర్మ సరికొత్త లాజిక్ తీశారు. ఒక ఫ్లాప్ సినిమా ద్వారా కూడా టెక్నీషియన్లు, దినసరి కూలీలు, చిన్న నటులకు ఉపాధి దొరికి డబ్బు చలామణి అవుతుందని అన్నారు. కానీ ఒక బ్లాక్‌బస్టర్ హిట్ సాధిస్తే, దాని ద్వారా వచ్చే వందల కోట్ల లాభాలు కేవలం సదరు హీరోలు, నిర్మాతలకు మాత్రమే చేరుతాయని స్పష్టం చేశారు. కాబట్టి ఇండస్ట్రీని ముంచుతోంది ఫ్లాప్ సినిమాలు కాదు, హీరోలు-నిర్మాతల నిర్లక్ష్యమేనని తేల్చిచెప్పారు.

# తొలిసారిగా బేబీ బంప్ ఫొటోలు షేర్ చేసిన సమంత..

స్టార్ హీరోయిన్ సమంత తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించి, అభిమానులకు మరిచిపోలేని సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇటీవల తాను గర్భవతినని వెల్లడించిన సమంత, ఇప్పుడు తొలిసారిగా బేబీ బంప్‌తో ఉన్న అధికారిక ఫొటోను పంచుకోవడంతో నెట్టింట ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ తాజా చిత్రంలో ఆమె మస్టర్డ్ యెల్లో రంగు కేప్ గౌన్‌లో, టర్కాయిస్ డ్రాప్ ఇయర్‌రింగ్స్, స్టైలిష్ బన్ హెయిర్‌స్టైల్‌తో ఎంతో అందంగా కనిపించారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుండటంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ఒకవైపు కెరీర్‌లో వరుస విజయాలను సాధిస్తూనే, మరోవైపు మాతృత్వపు తీపి అనుభూతిని స్వాగతించేందుకు సమంత సిద్ధమవుతున్నారు. ఇటీవల తన భర్త, దర్శకనిర్మాత రాజ్ నిడిమోరుతో కలిసి తమ తొలి బిడ్డకు స్వాగతం పలకబోతున్నట్లు ప్రకటించినప్పటి నుంచి, ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆమె నేరుగా బేబీ బంప్ ఫొటోను షేర్ చేయడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.మరోవైపు, వృత్తిగత జీవితంలోనూ సమంత విజయాల పరంపర దిగ్విజయంగా కొనసాగుతోంది. ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. సమంత సోలో హీరోయిన్‌గా నటించిన చిత్రాల్లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఇది సరికొత్త చరిత్ర సృష్టించింది. రాబోయే రోజుల్లో సమంత పూర్తి ఆరోగ్యంతో ఉంటూ, ఈ కొత్త జీవితంలోకి సంతోషంగా అడుగుపెట్టాలని కోరుకుంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో ప్రార్థనలు, శుభాకాంక్షల వర్షం కురిపిస్తున్నారు.





# ఫ్యామిలీ మెలోడీతో వచ్చిన రవితేజ..

## 'ఇరుముడి' నుంచి కొత్త పాట

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న కొత్త చిత్రం 'ఇరుముడి' నుంచి మేకర్స్ రెండో పాటను విడుదల చేశారు. 'యాలాలలో యాలాలలో' అంటూ సాగే ఈ మెలోడీ సింగిల్‌ను తాజాగా విడుదల చేశారు. కుటుంబ భావోద్వేగాలతో కూడిన ఈ పాట శ్రోతలను ఆకట్టుకుంటోంది.

ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం సమకూర్చారు. ప్రముఖ గాయకులు హేశం అబ్దుల్ వహాబ్, సాధిక కలిసి ఆలపించారు. తెలుగుతో పాటు తమిళంలో కూడా 'మనసు తన్నాలా' పేరుతో ఈ పాటను ఏకకాలంలో విడుదల చేశారు.

'ఇరుముడి' చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. సాయి కుమార్, బేబీ నక్షత్ర, అజయ్ ఘోష్ కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసిన చిత్రబృందం, ఆగస్ట్ 21న ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613